# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com







వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా శాంతి హోమం మండలాభిషేక మహోత్సవం...


విజయవాడ | సంపుటి:13 | సంచిక:307 | ఆదివారం | ఏప్రిల్ 20, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


## వైసిపి కి చేజారిన విశాఖ మేయర్ పీఠం

# అవిశ్వాస తీర్మానంలో కూటమి ఘన విజయం

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం –



గొలగాని హరివెంకటకుమారి

వైజాగ్ మేయర్ ప్రై కూటమి ప్రవేశ పెట్టిన అవిశ్వాసం తీర్మానం లో కూటమి విజయం సాధించింది.. మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇవ్వడంతో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూటమికి చెందిన 74 మంది సభ్యులు హాజరయ్యారు.. వైసిపి సభ్యులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు. కాగా అవిశ్వాస తీర్మానం గెలవాలంటే 74 మంది సభ్యులు అవసరం కాగా, ఆ బలం కూటమికి ఉండటంతో ఈ తీర్మానంలో కూటమి విజయం సాధించింది.. దీంతో ప్రస్తుతం మేయర్ హరివెంకటకుమారి పదవిని పోగొట్టుకున్నారు.అవిశ్వాస తీర్మాన పరీక్ష నేపథ్యంలో జీవీఎంసీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు భద్రత కల్పించారు. పాస్ చూసి జీవీఎంసీ లోపలికి అనుమతించారు. జీవీఎంసీ సిబ్బందిని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. పోలీసు కమిషనర్ శంఖబత్ర బాగ్చి భద్రతా ఏర్పాట్లు చేశారు.జీవీఎంసీలో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉండగా, 21వ డివిజన్ కార్పొరేటర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది.

మిగతా 2లో

# ప్రకాశం జిల్లాలో జీరో సైబర్ క్రైం

## -హోంమంత్రి వంగలపూడి అనిత



-30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు

-ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసుల విధి నిర్వహణ

-గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదు

-జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం

-కూటమి ప్రభుత్వం వచ్చాక కేసుల్లో రికవరీ బాగుంది

-పోలీసుల భద్రత, వసతుల కల్పనకు ప్రాధాన్యం

-గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉంది

-కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

-గతంతో పోలిస్తే సోషల్ మీడియాలో వికృత కామెంట్స్ తగ్గాయి

-సీసీ కెమెరాల వల్లే 70 శాతం కేసులలో నిందితులను పట్టుకున్నాం

-బాధితులకు న్యాయం,నేర విచారణకు పౌరుల భాగస్వామ్యం కావాలి

-పోలీస్ అకామిడేషన్ కోసం సీఆర్డీఏని తుళ్లూరు కేంద్రంగా 8 ఎకరాల స్థలం కోరుతాం

-గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసు న్నతాధికారులతో సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా కార్యకలాపాలను అరికట్టడంతో పాటు..ప్రజలకు భరోసానిచ్చేలా టెక్నాలజీ సాయంతో ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. పోలీసుల భద్రత, వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

మిగతా 2లో

# పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు





ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు శనివారం పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. మహారాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి సంజయ్ బెల్సారే, గోదావరి నది నిర్వహణ ఔరంగాబాద్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ తీర్మన్వర్,జలవనరులవిభాగం పుణె చీఫ్ ఇంజనీర్ హనుమంత్ గుణాలే,సీడీఓ నాసిక్ విభాగం చీఫ్ ఇంజనీర్ ఆశీష్ డియోగడే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమలను సందర్శించారు.పోలవరం ప్రాజెక్ట్ లో స్పిల్ వే, స్పిల్ వే గేట్లు, ఫిష్ లేడర్, ఎగువ, దిగువ కాఫర్ డామ్స్, దయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతం, పోలవరం జల విద్యుత్తు కేంద్రం తదితరాలను వీరు ఆసాంతం పరిశీలించారు. దయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, దాని నిర్మాణానికి ఉపయోగించే యంత్రాలు, మెటీరియల్ వివరాలను వారు తెలుసుకున్నారు

మిగతా 2లో

# ఈ నెల 25న ఖగోళంలో ఆవిష్కృతం కానున్న మహాద్భుతం

-శుక్రుడు, శని, నెలవంక అతి సమీపంలోకి రానుండటంతో ఏర్పడనున్న 'స్మైలీ ఫేస్'

-ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడి

-ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుం చైనా వీక్షించే అవకాశం



న్యూయార్క్ : ఈ నెల 25న గగనతలంలో ఒక అందమైన, మహా అద్భుతం ఆవిష్కృతం కానున్నది. సౌర కుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండడంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనున్నది. ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడించింది.

మిగతా 2లో



## ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ అభివృద్ధి: సిఎం రేవంత్ రెడ్డి

2

# చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఇది

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



చంద్రబాబు అరాచకాలను వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. ''చంద్రబాబు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని.. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తూ, గూండాయిజం చేస్తూ, ప్రలోభాలు, బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్ గా ఉన్న బీసీ మహిళను పదవినుంచి దించేయడం, మీరు చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం'' అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.''ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం 98 డివిజన్లు ఉన్న విశాఖపట్నం కార్పొరేషన్‌లో వైఎస్సార్‌సీపీ గుర్తుపై పోటీచేసి 58 స్థానాలను మా పార్టీవాళ్లు గెలుచుకోగా, టీడీపీ కేవలం 30 సీట్లు మాత్రమే గెలిచింది. మరి మీకు మేయర్ పదవి ఏరకంగా వస్తుంది?..బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ యాదవకులానికి చెందిన మహిళను మేం మేయర్ పదవిలో కూర్చోబెడితే, మీరు అధికార దుర్వినియోగం చేస్తూ, కోట్లాది రూపాయలతో ప్రలోభపెట్టి, పోలీసులను దుర్వినియోగం చేస్తూ, బెదిరిస్తూ, అప్పటికీ లొంగకపోతే మా పార్టీ కార్పొరేటర్లు విడిది చేసిన హోటల్‌పై మీ నాయకులతోనూ, పోలీసులతోనూ దాడులు చేయించారు. దీనికి సంబంధించిన సీసీ కెమెరా వీడియోలు ఇప్పుడు ప్రజ ల ముందే ఉన్నాయి. మరి దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? అవిశ్వాసం ప్రక్రియ స్వేచ్ఛగా జరిగిందని అనుకోవాలని అంటారా? అధికార దుర్వినియోగం కాదా ఇది?'' అంటూ వైయస్ జగన్ ప్రశ్నించారు. ''మరో ఏడాది గడిస్తే ఇప్పుడున్న కౌన్సిల్ పదవీకాలం పూర్తవుతుందని తెలిసీ, మళ్లీ ఎన్నికలు వస్తాయని తెలిసి కూడా, ప్రజలకు ఫలానా మంచి చేశాను అని చెప్పి ఓట్లు అడిగే ధైర్యం చంద్రబాబూ.. మీకులేదు. అందుకే అన్యాయమైన రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తున్నారు. మీ అప్రజాస్వామిక విధానాలకు దేవుడు, ప్రజలే గుణపాఠం చెప్తారు.

మిగతా 2లో




తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన బీసీ విభాగం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంకు హాజరై ప్రసంగించిన వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, మాజీ మంత్రులు జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, ధర్మాన కృష్ణదాస్, పార్టీ ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు- మహాత్మా జ్యోతిరావు పూలే, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు నివాళులర్పించిన నేతలు- ఇటీవల అనంతపురం జిల్లాలో హత్యకు గురైన కురుబ లింగమయ్యకు సంతాపం తెలిపిన నేతలు.

# బీసీలను బ్యాక్‌బోన్‌గా గుర్తించిన వైయస్ జగన్

- సామాజికంగా బీసీలకు వైయస్ జగన్ పెద్దపీట- బీసీ కార్పోరేషన్లు, పదవులను ఇచ్చి గౌరవించారు
- బీసీల వెన్ను విరిచిన ఘనుడు చంద్రబాబు
- నేడు కూటమి పాలనలో బీసీలపై దౌర్జన్యాలు
- బీసీల ఆత్మగౌరవాన్ని కాల రాస్తున్న కూటమి పార్టీలు
- రాజకీయంగా బీసీల ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్నారు
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో నేతల ధ్వజం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో సామాజిక న్యాయంను సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేసిన నాయకుడు వైయస్ జగన్ అని వైయస్‌ఆర్‌సీపీ నేతలు అన్నారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బీసీ విభాగం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే, స్వర్గీయ మహానేత వైయస్‌ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఇటీవల శ్రీసత్యసాయి జిల్లాలో దారుణ హత్యకు గురైన బీసీ నేత కురుబ లింగమయ్య మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన కులాలకు అండగా నిలిచి, వారిని అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్ళిన దార్శనికుడు వైయస్ జగన్ అని కొనియాడారు. ఆయన నేతృత్వంలో వైయస్‌ఆర్‌సీపీ బీసీల అభిమానాన్ని చూరగొం దని పేర్కొన్నారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు గత పదినెలలుగా బీసీలపై దాష్టీకాలకు పాల్పడుతున్నాయని, బీసీలను అణచివేస్తున్నాయని మండి పడ్డారు. రాబోయే రోజుల్లో వైయస్‌ఆర్‌సీపీ నేతృత్వంలో కూటమి దౌర్భాగ్యపు పాలనపై బీసీలు

మిగతా 2లో

ప్రజాభూమి

## ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ..

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై సిట్ దర్యాప్తు ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చిన మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దాదాపు 8 గంటల పాటు విచారించారు.కోర్టు ఆదేశాల మేరకు అధికారులు



న్యాయవాది సమక్షంలో మిథున్ రెడ్డిని వివిధ అంశాలపై విచారించారు. అనంతరం మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసి ఆయన సంతకాలను తీసుకున్నారు సిట్ అధికారులు. ఈ కేసులో మిథున్ రెడ్డిని మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.



శ్రీకాకుళం ఖ్యాతిని నలదిక్కుల చాటిన స్వాతంత్ర పోరాట యోధులు

# సర్దార్ గౌతు లచ్చన్న ఖ్యాతి

ప్రజాభూమి పలాస:

రైతు బంధువు శ్రీకాకుళం ఖ్యాతిని నలదిక్కుల చాటిన స్వాతంత్ర పోరాట యోధులు సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వచ్చా ఈశ్వరరావు మరియు వజ్రపుత్రుడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కర్నే రమణ అన్నారు అధ్యక్షులు కోరాడ మోహన్ రావు ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా రొయ్యపాడు గ్రామంలో ఉన్న సర్దార్ విగ్రహానికి వర్జ్రపుత్రుడు మండల టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 25న ఖగోళంలో ఆవిష్కృతం కానున్న మహాద్భుతం

మొదటిపేజీ తరువాయి

25న తెల్లవారు జాముకు ముందు శుక్రుడు, శని చందమామ (నెలవంక)కు అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడూ 'స్మైలీ ఫేస్' ఆకృతిని ప్రతిబింబించనున్నాయి.సూర్యోదయానికి ముందు అతి తక్కువ సమయం మాత్రమే కనిపించనున్న ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడి నుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉన్నది. రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనున్నాయి. ఈ వివరాలను అమెరికా అంతరిక్షసంస్థ నాసా సోలార్‌సిస్టమ్ అంబాసడర్ బ్రెండా కల్‌బర్టన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశమంతంగా ఉండడంతో వాటిని మామూలుగా వీక్షించవచ్చు. అయితే, స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి.

# బీసీలను బ్యాక్‌బోన్‌గా గుర్తించిన వైయస్ జగన్

మొదటిపేజీ తరువాయి

తిరుగుబాటుకు సిద్ధం అవుతున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎవరెవరు ఏం మాట్లాడారంటే...- సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన పార్టీ వైయస్ఆర్‌సీపీ: సజ్జల రామకృష్ణారెడ్డి, స్టేట్ కోఆర్డినేటర్స్వాంతత్రం వచ్చిన తరువాత సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన ఏకైక పార్టీ వైయస్ఆర్‌సీపీ. సమాజంలో అన్ని వర్గాలకు సమన్యాయం అందించి ప్రగతికి బాటలు వేయాలని అన్ని రాజకీయ పార్టీలు చెబుతాయి, కానీ మాటల్లో కాదు చేతల్లో చూపించింది ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే. ఇది ప్రజలకు కూడా తెలుసు. ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ వారు ఎవరైనా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా వైయస్ జగన్ గారు పాలించారు. సామాజిక న్యాయం విషయంలో అతి పెద్ద ముందడుగు వేశాం. తండ్రి వైఎస్సార్ ఆశయాలను సాధించేందుకు అగ్నిపరీక్షలన్నీ ఎదుర్కొని జగన్ గారు తను నమ్మిన సామాజిక న్యాయం కోసం కృషి చేశారు. సమాజంలో అణగారిన వర్గాలు ఏ మేరకు వాటా ఉంటే అన్ని చోట్లా నిర్ణయాధికారం వారికి దక్కుతుందో ఆలోచించి వారికి ఆమేరకు అవకాశం కల్పించారు. చంద్రబాబుది అవకాశవాద రాజకీయం, అధికారంలోకి రాగానే దోచుకోవడం. చంద్రబాబు ఈ సారి గతంలోలాగా కూడా చెప్పడం లేదు, ఓపెన్ గానే నేను చేయనంటున్నాడు, బరితెగించి మాట్లాడుతున్నాడు. జగన్ గారు సంక్షేమం విషయంలో చెప్పనివి కూడా చేసి ఆ తర్వాత ప్రజల వద్దకు వెళ్ళారు. పేదల గుండెల్లో మనం సంపాదించుకున్న స్థిరమైన స్థానం చెక్కు చెదరలేదు. చంద్రబాబు ఈ పదినెలల పాలన చూసి జనానికి అర్ధమవుతుంది. చంద్రబాబు దుర్మార్గపు పాలనను మనం ప్రజల్లోకి తీసుకెళదాం. మనం ప్రజల పక్షాన ఉన్నామనే విషయం కూడా వారికి తెలియజేద్దాం. మనం వ్యవస్థాగతంగా బలోపేతం అవుదాం, గతంలో కంటే మెరుగ్గా పూర్తిస్థాయి కమిటీలు నియమించుకుందాం, పార్టీని బలోపేతం చేయడానికి అందరం శ్రమిద్దాం. కూటమి ప్రభుత్వ అరాచకపాలనను ఎండగడదాం, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని బరితెగించి వ్యవహరిస్తున్నారు. నియంతృత్వ పాలనను చూస్తున్నాం. ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారు, అధికార యంత్రాంగమే మాఫియా ముఠాలా వ్యవహరిస్తుంది. విశాఖలో నానారకాలుగా చేసి అవిశ్వాసం నెగ్గించగలిగారు. ఒక బీసీ మహిళ మేయర్ గా ఉన్న చోట పదవి నుంచి తప్పించారు. ఎక్కడా బలం లేకపోయినా బెదిరింపులు, ప్రలోభాలకు గురిచేసి గెలిచే ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ మనం తట్టుకుని నిలబడ్డాం. ప్రజల మద్దతు మనకు మొదటి నుంచి ఉంది కాబట్టి అదే మనకు శ్రీరామ రక్ష. అనుబంధ విభాగాలు ఎంత బలంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుంది. బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసుకుని చురుగ్గా పనిచేద్దాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దాం. సమాజంలో అట్టడుగువర్గాలకు మనం లబ్ధి చేయగలిగాం, చంద్రబాబు చేస్తున్న మోసం కూడా మనకు కనిపిస్తోంది. మనం అన్ని విభాగాలలో అన్ని పోస్టులు భర్తీ చేద్దాం. మైక్రో లెవల్‌లో ప్లానింగ్ అవసరం, ఆ దిశగా అడుగులు వేద్దాం. కూటమి నాయకులు మనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు నడుపుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేక ఇలా అబద్దపు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని బలంగా తిప్పికొడదాం. గ్రామస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేద్దాం. అన్ని కమిటీలను వీలైనంత త్వరగా భర్తి చేద్దాం. దోచుకోవడమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోంది, ఎన్నికలు ఎప్పుడొచ్చినా సరే ఎదుర్కొని విజయం సాధిద్దాం, కూటమి పాలనలో బీసీలపై అరాచకాలు: మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ బీసీలు ఎవరికీ భయపడనవసరం లేదు, ప్రజల్లోకి మనం దూసుకువెళుతున్నాం. బీసీలంటే బ్యాక్ బోన్ క్లాసెస్ అని మన నాయకుడు జగన్ గారు నిర్వచించారు, మన పార్టీ బీసీల నుంచే ఉద్భవించింది. కూటమి పాలనలో అరాచకాలు అణగారిన వర్గాలపై ఎక్కువగా జరిగాయి. అనంతపురం జిల్లాలో బీసీ నేత కురుబ లింగమయ్యను దారుణంగా చంపారు. మన బీసీలంతా ఒక్కటై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎదిరించాల్సిన సమయం వచ్చింది. విశాఖ మేయర్ గా ఒక బీసీ మహిళను జగన్ గారు నియమిస్తే ఆమె పదవీ కాలం ముగియకముందే అక్రమంగా దింపేశారు. జగన్ గారి పాలనలో బీసీలకు న్యాయం చేశారు. కూటమి పాలనలో ఏ ఒక్కరికీ ఏ పథకం అందడం లేదు. మన పార్టీని మనమంతా కలిసి తిరిగి నిలబెట్టుకుందాం. వైయస్ఆర్‌సీపీ పాలన బీసీలకు స్వర్ణయుగం: ఆర్. రమేష్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుబీసీలను గత ప్రభుత్వాలు ఓటుబ్యాంక్ గా చూస్తే జగనన్న మాత్రం బీసీలను వెన్నెముకలాగా భావించి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వాటికి 56 మందిని ఛైర్మన్‌లుగా, 612 మందిని డైరెక్టర్లుగా నియమించారు. 32 మంది బీసీలను ఎమ్మెల్యేలుగా గెలిపించి, అందులో 11 మందిని మంత్రులుగా చేసిన ఘనత మన జగనన్నది. బీసీ డిక్లరేషన్ కూడా ఇచ్చిన ఘనత మన జగనన్నది. జగనన్న ప్రభుత్వంలో ఏ పదవులు అయినా బడుగు, బలహీనవర్గాలకే ప్రాధాన్యతనిచ్చారు. కడప జిల్లాలో యాదవ సామాజికవర్గం నుంచి మొట్టమొదటి వ్యక్తిగా చట్టసభల్లో అడుగుపెట్టింది నేను. నాకు ఈ అవకాశాన్ని జగనన్న కల్పించారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నన్ను ఎమ్మెల్సీని చేశారు. అంతేకాదు నాకు వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్ష పదవిని కూడా ఇచ్చారు. చంద్రబాబు గొర్రెలు, బర్రెలు కాసుకునే వారికి చట్టసభలెందుకు అన్నారు, కానీ జగనన్న 5 మందిని ఎమ్మెల్సీలుగా చేశారు, ఇద్దరిని మంత్రులుగా చేశారు. స్పీకర్ గా కూడా తమ్మినేని సీతారామ్ గారికి అవకాశం ఇచ్చి బీసీలను గౌరవించారు. చంద్రబాబు బీసీల వెన్నెముక విరిస్తే జగనన్న మాత్రం మనల్ని బీసీలకు రాజ్యాధికారం కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలను నట్టేట ముంచింది, కూటమి నాయకులు ప్రజల వద్దకు వెళితే తరిమితరిమి కొడతారు. కూటమి పాలనలో స్కీమ్‌లు నిల్ - స్కామ్‌లు ఫుల్, దోపిడీ ఫుల్ - డెవలప్‌మెంట్ నిల్, కమిషన్లు ఫుల్ - పథకాలు నిల్. 2029లో జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం.- కూటమి పార్టీలకు బీసీల సత్తా చూపిద్దాం అని అన్నారు.

# అవిశ్వాస తీర్మానంలో కూటమి ఘన విజయం

మొదటిపేజీ తరువాయి

ఎక్స్ అఫిషియో సభ్యులు 16 మంది ఉండగా, 11 మంది కూటమి వైపే ఉన్నారు. వైఎస్సార్సీపీకి నలుగురి బలం ఉంది. కార్పొరేటర్లు జనసేనకు 14 , బీజేపీకి ఇద్దరు, టీడీపీకి 48 మంది కలిసి మొత్తం 75 మంది వరకు సంఖ్యాబలం ఉండగా, సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు.అవిశ్వాస తీర్మాన పరీక్షకు విశాఖ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. విశాఖ ఇన్‌ఛార్జి కమిషనర్, కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలోకి ఇతరులను అనుమతించ లేదు. కార్పొరేటర్లు హాల్‌లోకి రాగానే ఫోన్లు ఫ్లైట్ మోడ్‌లో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 11 గంటలకు హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. విశ్వాస పరీక్షకు ఏర్పాట్లను ముందు నుంచీ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి హరేంధిరప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షించారు. అవిశ్వాస తీర్మాన పరీక్ష నేపథ్యంలో జీవీఎంసీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు భద్రత కల్పించారు. పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి భద్రతా ఏర్పాట్లు చేశారు. పాస్ చూసి జీవీఎంసీ లోపలికి అనుమతించారు. జీవీఎంసీ సిబ్బందిని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. జీవీఎంసీలో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉండగా, 21వ డివిజన్ కార్పొరేటర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. ఎక్స్ అఫిషియో సభ్యులు 16 మంది ఉండగా, 11 మంది కూటమి వైపే ఉన్నారు. వైసీపీకి నలుగురి బలం ఉంది. కార్పొరేటర్లు జనసేనకు 14 , బీజేపీకి ఇద్దరు, టీడీపీకి 48 మంది కలిసి మొత్తం 75 మంది వరకు సంఖ్యాబలం ఉండగా, సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు.

ఇక శిబిరాలకు స్వస్తి

మేయర్ పీఠంపై వారాల తరబడిహైటెన్షన్ కొనసాగింది. వైసీపీ, కూటమి నేతలు నువ్వా నేనా అన్నట్టు వ్యూహాలు రచించారు. అమలు చేశారు. ఈ పోటాపోటీ క్యాంపులతో పొలిటికల్ హీట్ పెరిగింది. ఇటు వైసీపీ, అటు కూటమి పెద్దలు తమ సభ్యులను విదేశాలకు తరలించారు. సంఖ్యాబలం బొటాబొటిగా ఉండటంతో ఎప్పుడు ఎవరు గోడ దూకుతారో అనే టెన్షన్ అన్నిపార్టీల్లో కంగారు పెట్టింది. తీరా అవిశ్వాస తీర్మానం సమాయానికి కూటమి పైచేయి సాధించింది. 74 మంది సభ్యుల ఓటింగ్‌తో.. మేయర్ సీటు నుంచి వైసీపీని తొలగించింది. ఇన్నాళ్లు మలేషియాలో ఉన్న కూటమి కార్పొరేటర్లు తీర్మానానికి ముందే విశాఖకు చేరుకున్నారు. వైసీపీ కార్పొరేటర్లు మాత్రం కేరళ, శ్రీలంకలోనే ఉండిపోయారు. అవిశ్వాస తీర్మానం నెగ్గేందుకు 74 మంది సభ్యుల మద్దతు అవసరం. వైసీపీకి 30 మంది కార్పొరేటర్ల మద్దతు మాత్రమే ఉంది. వైసీపీ నుంచి మరో ఇద్దరిని తీసుకొచ్చేందుకు కూటమి ప్రయత్నించింది. తమ కార్పొరేటర్లను టీడీపీ నేతలు బెదిరించారంటూ.. వైసీపీ ఓ వీడియో విడుదల చేసింది. కేరళలో తమ కార్పొరేటర్లు ఉన్న రిసార్ట్‌కు అర్ధరాత్రి టీడీపీ నేతలు వచ్చారంటూ.. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వీడియో విడుదల చేశారు. వైసీపీ విడుదల చేసిన వీడియోలో ఏపీ మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, వీఆర్డీయే ఛైర్మన్ కనిపించారు. ఎంత ప్రయత్నం చేసినా విశాఖ మేయర్ పీఠాన్ని వైసీపీ కాపాడుకోలేక పోయింది. అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకుంటున్నాయి.

టీడీపీ గూటికి చేరిన వైసీపీ కౌన్సిలర్లు..

నాలుగేళ్ల కిందట జీవీఎంసీ ఎన్నికల్లో మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకట కుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు.

మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. ఇక అనేక నాటకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీ కార్పొరేట్లరు .. అవిశ్వాస తీర్మానం విజయం తథ్యమని భావించి.. ముందస్తుగా కౌన్సిల్ భేటీకి బహిష్కరించారు.

# ప్రకాశం జిల్లాలో జీరో సైబర్ క్రైం

మొదటిపేజీ తరువాయి

ప్రకాశం జిల్లాలో గత మూడు నెలలుగా జీరో సైబర్ క్రైమ్ సాధ్యం చేశామని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ విభాగం అందిస్తోన్న సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గుంటూరు, బాపట్ల ప్రాంతాల్లో సైబర్ నేరాలను అదుపు చేయడమే కాకుండా రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ బృందాల సహకారం తీసుకుని సైబర్ నేరాలను పూర్తిగా తగ్గిస్తామన్నారు. నియంత్రిస్తాం నెల్లూరు జిల్లా సహా అన్ని చోట్ల సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసు న్నతాధికారులతో హోంమంత్రి అనిత గుంటూరులోని పోలీస్ కార్యాలయం వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేశామని హోంమంత్రి వెల్లడించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు తమ కర్తవ్యం నిర్వహిస్తున్నారన్నారు. హైకోర్టు, రాజధాని, సచివాలయం, రాజకీయ పార్టీ కార్యాలయాలు, నాయకుల నివాసాల నేపథ్యంలో గుంటూరులో మరింత భద్రత పెంచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ల ఆధునికీరణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదనలు వచ్చాయని వాటి ఏర్పాటు దిశగా ముందుకెళతామన్నారు. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో జగన్ ప్రభుత్వం నియామకం చేపట్టలేదని హోంమంత్రి అనిత విమర్శించారు.

మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమని మీడియా ప్రతినిధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను ఉద్దేశించి హోంమంత్రి అన్నారు. గోరంట్ల మాధవ్ విషయంలో పోలీసుల పొరపాటు ఉందని తేలినందునే సస్పెన్షన్ చేసినట్లు స్పష్టం చేశారు. వైసీపీ చర్యలకు కాలం సమాధానం చెబుతుందన్నారు. చట్టప్రకారం శిక్షించడంపై మరింత దృష్టి సారిస్తామని హోంమంత్రి తెలిపారు.వైసీపీ పాలనలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం జరిగిందని హోంమంత్రి అనిత ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.10-12 కోట్లు ఖర్చు పెట్టి ఆ విభాగాలకు తిరిగి ఊపిరి పోసిందన్నారు. సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. టెక్నాలజీ, వసతుల కల్పన ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నిండిందన్నారు. ఎస్పీ పరిధిలో ప్రతి జిల్లాలో 5-10వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నిందితులను పసిగట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా స్వచ్ఛందంగా సీసీలను ఏర్పాటు చేసుకోవాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. డ్రోన్ వస్తే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్లు భయపడి పారిపోయే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారన్నారు. కోటప్పకొండలో అంత రద్దీ సమయంలో కూడా డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా పటిష్ట నిఘా పెట్టడం సాధ్యమైందన్నారు. బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో బీచ్, తీర ప్రాంతం నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్ లో పటిష్ట నిఘా పెట్టామన్నారు. అక్కడి గజ ఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పించి భద్రతను పెంచుతామన్నారు.

బాధితులకు న్యాయం చేయడం,నేర విచారణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమన్నారు. ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా గత ఐదేళ్లు మహిళా పోలీసుల సేవలను గత ప్రభుత్వం వాడుకుందని హోంమంత్రి అన్నారు. మహిళా పోలీసుల ద్వారా అవగాహన పెంచి నేరాల పట్ల ప్రతి కుటుంబాన్ని అప్రమత్తం చేస్తామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. మహిళా పోలీసుల విద్యార్హతలను బట్టి తగు శిక్షణనిచ్చి వారి సేవలు సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలకు మరింత నైపుణ్యమందించి పటిష్టంగా మారుస్తామన్నారు. 95-బ్యాచ్ సీఐలను డీఎస్పీలుగా ప్రమోట్ చేసే విషయంలో కోర్టు నుంచి ఇటీవల ఊరట లభించిందన్నారు. సూపర్ న్యూమరీ పోస్టులపైన కూడా దృష్టి పెడతామన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి సమస్యలను అధిగమించి 6వేల మంది నియామకం చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే '112 టోల్ ఫ్రీ నంబర్' విషయంలో ఏ ఇబ్బంది లేదన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అప్పటికప్పుడు సరి చేస్తామన్నారు.

తుళ్లూరు కేంద్రంగా పోలీస్ అకామిడేషన్ కోసం 8 ఎకరాల స్థలం కావాలని సీఆర్డీఏని కోరనున్నట్లు స్పష్టం చేశారు. ఏ ఆడపిల్లను వేధించినా, దూషించినా కూటమి ప్రభుత్వం ఒకేలా స్పందిస్తుందని హెచ్చరించారు.సమీక్షకు ముందు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని హోంమంత్రి అనిత పరిశీలించారు. అనంతరం స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రాంతాలలో స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని నిర్వహించాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు గుంటూరు పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత స్వయంగా చీపురు పట్టి చెత్తను ఊడ్చి పారిశుధ్యకార్మికుల్లో ఉత్సాహం నింపారు. పరిశుభ్ర, ఆరోగ్య, హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో మన ఇళ్లు, వీధులను పరిశుభ్రంగా మార్చుకోవడం అనివార్యమన్నారు.హోంమంత్రి అనిత అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ , పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, బాపట్ల ఎస్పీ తుషార్ దూడి, నెల్లూరు అడిషనల్ ఎస్పీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు

మొదటిపేజీ తరువాయి

పోలవరం ప్రాజెక్టులో ఫిష్ లేడర్ ప్రత్యేకతను ఏపీ జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేకంగా వివరించారు. గోదావరి నదికి వరద సమయంలో పులస చేప వరదకు ఎదురీదుతూ వస్తుందని, ప్రత్యేకంగా ఆ చేపల కోసమే ఫిష్ లేడర్ నిర్మించామని, దేశంలో మరెక్కడా ఇలాంటి నిర్మాణం లేదని మన అధికారులు మహారాష్ట్ర అధికారులకు వివరించారు.పోలవరం ప్రాజెక్టు నుంచి మహారాష్ట్ర అధికారులు పట్టిసీమ ఎత్తిపోతల పథకం సందర్శించారు.

అక్కడ పంప్ హౌస్, ఫోర్ బే లను పరిశీలించారు.గోదావరి నది కి వరద వచ్చే సమయం లో ఆ నీటిని పట్టిసీమ ద్వారా తరలించి కృష్ణా డెల్టా తో పాటు ఇతర ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని, రికార్డు సమయంలో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామని అధికారులు తెలిపారు.పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర అధికారులను ప్రాజెక్ట్ సిఈ కే నరసింహమూర్తి శాలువా కప్పి సత్కరించారు. మహారాష్ట్ర అధికారులకు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం గురించి సిఈ కే నరసింహమూర్తి, ఈఈ డి శ్రీనివాస్, ఏఈఈలు పద్మకుమార్, అనీల్ కుమార్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, డి జీ ఎం మురళి పమ్మి వివరించారు.

# ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ అభివృద్ధి: సిఎం

టోక్యో: జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సిన ప్రగతి సాధించామని అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ని పరిశీలించామని అన్న రేవంత్ మూసీ ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఢిల్లీని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని సిఎం పేర్కొన్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి అని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. 'తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని అన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు' అని జపాన్‌లో స్థిరపడ్డ తెలుగువారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

## చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఇది

మొదటిపేజీ తరువాయి

ఇన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు గురిచేసినా తలొగ్గక పార్టీవైపు, ప్రజలవైపు నీతి, నిజాయితీగా నిలబడి చిత్తశుద్ధి చాటుకున్న వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లను, అలాగే వామపక్షాలకు చెందిన కార్పొరేటర్లను అభినందిస్తున్నాను.రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమకు అధికారం లేకపోయినా అధికార దుర్వినియోగం, కండబలంతో వాటిని చేజిక్కించుకోవడానికి చంద్రబాబుగారి కుటిల ప్రయత్నాలను దీటుగా ఎదుర్కొని నిలబడుతున్న మా పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు మరోసారి హ్యాట్సాప్ చెప్తున్నా'' అని వైయస్ జగన్ పేర్కొన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# పాలక మండలి పెట్టుకొని ధర్నా చేపట్టడం సిగ్గు చేటు

## - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి మేజర్ పంచాయతీలో పాలక మండలి అంతా వైసీపీ నేతలే ఉండి కూడా పంచాయతీ కార్యాలయం వద్ద వైసీపీ ధర్నా చేపట్టడం సిగ్గు చేటని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొడ్డి దారిన వచ్చి మేజర్ పంచాయతీలో వైసీపీ నేతలు పాలక మండలి సభ్యులుగా ఉన్నారని చెప్పారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ ఆకౌంట్ లో ఉన్న డబ్బులను చెక్ రూపంలో ఇవ్వకుండా నగదు రూపంలో ఇవ్వడం వలన ఇటీవల సస్పెండ్ కు గురికావడం జరిగిందని చెప్పారు. ఎలాంటి తప్పు చేయక పోయిన వైసీపీ నిర్వాకం వలనే అన్యాయంగా ఇఓ సస్పెండ్ అయ్యాడని చెప్పారు. అలాగే సర్పంచ్ కు చెందిన చెక్ పవర్ కూడ రద్దు అయ్యిందని చెప్పారు. వైసీపీ నేతలు చేపట్టిన ధర్నా చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వేంపల్లెకు పంచాయతీ కార్యదర్శిని నిన్నటి రోజు గుడ్ ఫ్రైడే సెలవు రోజైనా కార్యదర్శిని నియమించినట్లు తెలిసి వైసిపి నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. సోమవారం రోజు ఈవో గ్రామ పంచాయతీకి విధులు నిర్వర్తించడానికి వస్తున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు మహమ్మద్, వేమ కుమార్, దక్కా రమేష్, శివ ఎడాల జగదీష్ పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షుడు కి ఘన సన్మానం

ప్రజా భూమి,రామచంద్రాపురం



రామచంద్రపురం మండలం వైసిపి పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తిమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన నెల్లేపల్లి వెంకటేష్ రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని ప్రతి నాయకుడిని కలుపుకొని పోయి పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. అలాగే మా ఎస్సీలలో ఎవరికైనా సమస్యలు వస్తే ముందుండి ఆ యొక్క సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, మోహన్, మురళి, ఉమాపతి, సురేష్, మనీ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామిబ్రహ్మోత్సవాలుజరుగుతున్న సందర్భముగా పోలీసు వారూ మార్కాపురంపట్టణంలో డ్రోన్కెమెరాల పర్యవేక్షణలో ప్రత్యేకదృష్టిపెట్టామన్న. సీఐసుబ్బారావు. రథసప్తమి సందర్భముగా వచ్చే భక్తులను మద్యం మరియువ ఱత్తుపదార్థాలను. సేవించిఎటువంటి భయభ్రాంతులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఎలక్ట్రికల్ ప్రభలు నిర్వహిస్తున్న సమయంలో ఎటువంటి గొడవలు కాకుండా ప్రత్యేకనిఘా ఉంచామన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్న సీఐ.నాలుగు మాడవీధులలో పూర్తిగా ట్రాఫిక్ ను నిలిపివేస్తూ వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులుకలగకుండా వన్ వే ద్వారాట్రాఫిక్కునియంత్రిస్తాం అన్న సిఐ సుబ్బారావు.

# పాతగేయ క్షేత్రంలో అన్నదాన నికి పదివేల విరాళం ఇచ్చిన బోండా సుబ్బారావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం, పాదగాయా క్షేత్రం పిఠాపురం వాస్తువ్యాలు బొండా సుబ్బారావు గారి మేనల్లుడు కొత్త సూర్యనారాయణ (బొండా పెద్దబ్బాయి) భార్య రావయ్యమ్మ జ్ఞాపకార్థం బొండా సుబ్బారావు సుబ్రహ్మణ్యం శ్రీ స్వామి వారి నిత్యన్నప్రసాదమునకు శాశ్వత అన్నప్రసాదం పథకము ద్వారా రూ : 1,00,000/-లు విరాళములు ఇచ్చియున్నారు. దాతకు శ్రీ అమ్మ వారికి చిత్రపట్టం మరియు అన్నప్రసాదం బాండ్ అందజేసి వేధ ఆశ్వీరవచ్చనము చేయడమైనదని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి, శ్రీకాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది. తెలియయజేసీయున్నారు.

# పోలవరం నిర్వాసితులందరికీ స్థానికంగా పునరావాసం ఏర్పాటు చేయాలి. ( సిపిఐ డిమాండ్ ).

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పోలవరం ముంపు ప్రాంతంలో అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, కూనవరం, విఆర్ పురం మండల ప్రజలకు ఈ మండలాల్లోనే పునరావాసం ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు శింగు నరసింహారావు డిమాండ్ చేశారు. కూనవరం విఆర్ పురం మండలాల కార్యకర్తల సమావేశం శనివారం పొట్టాబత్తుల సురేష్ అధ్యక్షతన కూనవరం సిపిఐ కార్యాలయంలో జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శింగు నరసింహారావు మాట్లాడుతూ పోలవరం ముంపుకు గురవుతున్న ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసే విషయంలో ప్రభుత్వం చెప్పేదానికి ఆచరించే దానికి సంబంధం లేకుండా ఉందని అన్నారు. ఇప్పటికీ అనేకమంది అర్హులైన వారి పేర్లు లబ్ధిదారులు జాబితాలో చేర్చలేదని, నిష్పాక్షపాతంగా వారందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చట్టంలో నిర్వాసితుడే మొదటి లబ్ధిదారుడు కావాలని ఉందని, కానీ ప్రభుత్వం ఈ విషయం ఇప్పటివరకు గుర్తించినట్లు కనిపించడం లేదని అన్నారు. ఇటీవల ప్రభుత్వం థర్డ్ పార్టీ సర్వే పేరుతో అనేకమంది అర్హులను తొలగించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు మాట్లాడుతూ కూనవరం విఆర్ పురం మండలాల్లో నివాసానికి సాగుకు అనుకూలమైన అటవీ భూములు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఇక్కడే నివాసం ఉంటామని కోరుకున్న ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు సాగుభూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు సిపిఐ పోరాడుతుందని చెప్పారు. గ్రామ గ్రామాన మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, వి ఆర్ పురం మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు (ఏసు) సూరం వెంకటేశ్వర్లు, పుట్టి కృష్ణార్జునరావు, ఎడ్ల గణేష్ , సూరం ముత్యం, పుట్టి గణపతి, బుడపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారునికి రేషన్ అందివ్వాలి- ఆర్డీఓ చిన్నయ్య

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి లబ్ధిదారునికి డీలర్లు రేషన్ అందివ్వాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని చింతలమడుగుపల్లె, కాలేజీ రోడ్డులో ఉన్న రేషన్ షాపులను పులివెందుల ఆర్డీవో చిన్నయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే రేషన్ కు సంబంధించిన రికార్డులను కూడ తనిఖీ చేసి స్టాక్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ ప్రతి నెల కార్డుదారులకు రేషన్ అందలేదని ఫిర్యాదులు అందితే అలాంటి డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముందుగా గ్రామస్థులకు ఆయా రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరారు. ఇతర మండలాల్లో ఉన్న ప్రజలకు ముందుగా ఇవ్వరాదని బ్లాక్ లిస్టులో ఉన్న బియ్యాన్ని వారికీ పంపిణీ చేయాలని కోరారు. ఇతర గ్రామాల్లో, మండలాల్లో ఉన్న వారికి బియ్యం పంపిణీ చేయడం వలన ఆయా రేషన్ షాపుల పరిధిలో ఉన్న వారికి బియ్యం పంపిణీ కావడం లేదని లబ్ధిదారుల నుండి ఫిర్యాదు వస్తున్నట్లు చెప్పారు. కాబట్టి ముందుగా ఆయా రేషన్ షాపుల పరిధిలో ఉన్న కార్డుదారులకు బియ్యం పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే అలాంటి వారికి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డీలర్ షిప్ లను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బియ్యం పంపిణీ చేసే సమయంలో కూడా కార్డుదారులకు సమాచారం కూడ ఇవ్వాలని సూచించారు. ఈయన వెంట ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ దుర్భర స్థితి

## - కొత్త ఇఓ నియమించి, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

## - కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన వైసిపి నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక గ్రామ పంచాయతీ దుర్భర స్థితిలో ఉందని వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం పంచాయతీ కార్యాలయం ఎదుట వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే కొత్త ఇఓ ని నియమించి, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే మేజర్ పంచాయతీగా గుర్తింపు ఉన్న వేంపల్లె గ్రామ పంచాయతీ చాలా దుర్భరమైన స్థితిలో ఉండడం గమనార్హం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇక్కడ పని చేస్తున్న ఇఓ ని సస్పెండ్ చేసి గత రెండు మాసాలు గడుస్తున్నప్పటికీ ఆ స్థానంలో కొత్త ఇఓ ని నియమించ లేక పోతున్నారని, ఇఓ లేని కారణంగా సిబ్బంది జీతాలు, సచివాలయ సిబ్బందికి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మండిపడ్డారు. అలాగే గత 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుంచి జీతాలు చెల్లించలేదని, వీరి సమస్య మరి దారుణంగా ఉందన్నారు. వీరి పిల్లల ఫీజులు, ఇంటి బాడుగ, కరెంటు బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంచాయతీ పరిధిలో పారిశుధ్య సమస్య ఎక్కడ చూసినా అధ్వానంగా ఉందని, సైడ్ కాలువలు శుభ్రం చేయక పోవడంతో దుర్వాసన, దోమల బెడద తీవ్రంగా ఉందని తెలిపారు. అలాగే దీనిపై స్థానిక ఎంపిడిఓ, డిఎల్పిఓ కీ వివరణ కోరగా తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కొత్త ఇఓను నియామకం చేసి, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తైన ఆర్టీసీ బస్టాండ్, రైతు బజార్ ని ఇంత వరకు వినియోగంలోకి తేకుండా పోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ బాషా, రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ఇతరత్రా నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా శాంతి హోమం మండలాభిషేక మహోత్సవం...

ప్రజా భూమి జగ్గంపేట





కాట్రావులపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా శాంతి హోమం మండలాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పునఃప్రతిష్ఠించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా మండలాభిషేకం, శాంతిహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన 100మంది దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయన పునఃప్రతిష్ఠ, ఇతర క్రతువులను విశేషంగా నిర్వహించిన పండితులు పాణింగపల్లి పవన్ కుమార్ ఆచార్యులు దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. సువర్ణ కంఠాభర ణాన్ని అందించి ఆగమరత్న బిరుదుతో సన్మానం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుందాం గోడ పత్రిక ఆవిష్కరించిన శంకర్రావు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్నం స్థానిక సూర్య గ్రంథాలయం నందు ,ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుందాం అనే బృహత్తర ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం ప్రవేశాలు పెంచుటకు సమాజం తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఇతర ప్రజా సంఘాలను భాగస్వామ్యం చేయాలని తద్వారా పేద ప్రజలకు ప్రభుత్వ విద్య నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని తెలియజేశారు విద్యా వ్యవస్థ ప్రైవేటీకరణ పెరిగి పేద ప్రజల సంపాదనలో అధిక భాగం బడి ఫీజులు కట్టడానికి సరిపోతుందని కావున ప్రభుత్వ విద్య కాపాడుకోవడం ద్వారా ప్రజలపై ఆర్థికభారం తగ్గుతుందని తెలియజేశారు కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక పిఠాపురం మండల అధ్యక్షులు నరాల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు నారాయణ మరొక ఉపాధ్యక్షులు బి సుబ్రహ్మణ్యం గౌరవ అధ్యక్షులు వి సత్యనారాయణ రెడ్డి కార్యకర్తలు కే విశ్వనాథం ,శ్రీనివాస బాలెం నూకరాజు మన ఊరు మన బాధ్యత అధ్యక్షులు కొండెపూడి శంకర్రావు ఉపాధ్యాయులు ఎం వివి సత్యనారాయణ ఏవి రమణమూర్తి ఎం మాధవన్ జక్కతారావు వి పాములయ్య పాల్గొన్నారు.

# గుర్రప్పాలెం గ్రామంలో కె.ఎ.పి పై గ్రామ సభ

ప్రజా భూమి జగ్గంపేట




గుర్రప్పాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు ర్యాలీ చేసారు ప్రకృతి వ్యవసాయ నినాదాలు చెపుతూ అందరూ కలిసి ర్యాలీ చేసారు. అనంతరం గుర్రప్పాలె%o పరిధిలో ఉన్న సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసారు. సభ పడాల రాంబాబు పకృతి వ్యవసాయం గురించి వారి పకృతి వ్యవసాయంలో అనుభవాల గురించి వివరించారు . అడ్డాల సుబ్బారావు ప్రకృతి వ్యవసాయం ఉపయోగాలు గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం గురించి వాటి ఆహార ఉత్పత్తుల మార్కెటింగ్ గురించి విఎఎ దీప్తి మాట్లాడారు . పడాల. విష్ణు మూర్తి ప్రకృతి వ్యవసాయ సిబంది కి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాము అన్ని చెప్పారు . 365 రోజులు భూమిని పలు పంటలతో కప్పి ఉంచాలి అని పప్పల దుర్గాప్రసాద్ చెప్పడం జరిగింది. పిడుగు సంతోష్ రైతులందరికీ పిఎండిఎస్ విత్తనాలు గురించి వాటి ఉపయోగాలు గురించి చెప్పారు . అబ్బిరెడ్డి. వీరబాబు ప్రతి ఒక్క రైతు వారి కుటుంబానికి సరిపడా పకృతి వ్యవసాయం చేయాలని అన్నారు. ఎమ్ . టీ భాస్కరరావు పలు పంటలు వెయ్యడం వల్ల రైతులకు వచ్చే లాభాలు గురించి నాటు విత్తనాలు వాడడం వల్ల మనకు వచ్చే ఆదాయం బాగా పెరుగుతుందని తెలిపారు . ఎన్ ఎఫ్ ఎల్ టు రాజేష్ గ్రామసభ ఎందుకు ఏర్పాటు చేశారో దాని యొక్క ముఖ్య ఉద్దేశం గురించి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి చెప్పారు. ప్రకృతి వ్యవసాయ ఎస్ టు ఎస్ రైతులు అబ్బిరెడ్డి రమణ, ఎర్ర రామకృష్ణ ,ములికి చిన్న కృష్ణ ,పోంద్రు బాలనాగు ,సిహెచ్ వెంకటరమణ ,అబ్బిరెడ్డి మహేష్ , లకు సన్మానాలు చేయడం జరిగింది . చీపురుపల్లి. సత్యనారాయణ , ఎన్ ఎఫ్ ఎల్ టు చెరుకూరి కృష్ణవేణి ,వీర రాఘవ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది గ్రామ ప్రజలు డోక్రా మహిళలు హాజరు కావడం జరిగింది.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - జిల్లా ఇన్చార్జి అధికారి జీ.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్

-ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పర్యావరణ పరిరక్షణ ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం పిఠాపురం శ్రీ బాదం మాధవరావు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ - వ్యర్థాలు వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి జీ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్. వర్మ, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని పాఠశాల ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేశారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వ్యర్థాలతో కలిగి దుష్పరిణామాలను వివరిస్తూ పాఠశాల విద్యార్థులు వేసిన రంగోలిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ - వ్యర్థాలు అంటే ఏమిటి, ఈ - వ్యర్థాలు పర్యావరణంపై చూపిస్తున్న ప్రభావం, ప్రకృతి సహజంగా వచ్చిన ఇంధన వనరులను ఏ విధంగా వినియోగించుకుంటే భవిష్యత్ తరాలకు అందించవచ్చు అనే అంశాలపై విద్యార్థులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఇన్చార్జి అధికారి జీ. వీరపాండ్యన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గత మూడు నెలలుగా ఒక్కొక్క అంశంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏసీ, రిఫ్రిజిరేటర్, టీవీ, సెల్ ఫోన్, కంప్యూటర్ వంటి ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను శాస్త్రీయ పద్ధతిలోని డిస్పోజల్ చేయాలని ఈ అంశాలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టారని ఈ సందర్భంగా జీ.వీరపాండ్యన్ సూచించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ కాకినాడ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వరుసగా నాలుగో నెల జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు మన గృహాల్లో ఉంచుకోవడం ద్వారా తెలియకుండానే అవి మన ఆరోగ్యంపైన పర్యావరణం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఆయన తెలిపారు. తమ గృహాల్లోని నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చు అన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చు అని ఆయన తెలిపారు. పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం అధిక ఉపయోగించడం ద్వారా ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ వ్యాధులు ఎక్కువైపోయాయి అన్నారు.అదేవిధంగా పాఠశాల నుంచి యోగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.శ్యామ్ బాబు, కన్స్యూమర్ ఫారం మెంబర్ శశి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు కి 75 వ జన్మదిన శుభాకాంక్షలు

## - ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ..



ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

అలుపెరుగని పోరాట యోధుడు, నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరఫున, ఏలూరు నియోజకవర్గ ప్రజల తరఫున, ఉమ్మడి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల తరఫున 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అంటే తెలుగువారి ఆత్మవిశ్వాస ప్రతీక, రాజకీయం విజ్ఞానం కలగలిసిన అరుదైన ప్రతిభ అని, ఆధునిక యువతకు వారు స్ఫూర్తి ప్రదాత అని, అందరిని అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తం, తిరుగులేని ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ముందుగా 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా మంచి మంచి ఆలోచనలతో, పేద ప్రజలకు ఉపయోగపడే మంచి మంచి పథకాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా, ఆ భగవంతుడు ఏడు కొండల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని, వారికి మంచి ఆరోగ్యాన్ని,మంచి ఆలోచనలను, అన్ని రకాలుగా వారిని ఆశీర్వదించి రాష్ట్రానికి మంచి జరిగే విధంగా, రానున్న రోజుల్లో నవ్యాంధ్రప్రదేశ్ భారత దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా వారి యొక్క ప్రణాళికలు కొనసాగించే విధంగా ఆ భగవంతుడు అన్ని రకాలుగా ఆశీర్వాదాలు అందజేయాలని కోరి ప్రార్థిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ముందుగా 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదం..

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో బాగంగా కలెక్టరేట్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఏలూరు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణకోసం ప్రత్యేక లక్ష్యంతో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ఈవారం ఈ చెక్ థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ చెక్ కార్యక్రమంలో వివిధ శాఖల నుండి సేకరించిన ఎలక్ట్రానికి వేస్టును పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వేస్ట్ ను సరైన పద్ధతిలో రీసైక్లింగ్ చేయకపోవడం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయన్నారు. కార్యాలయాల్లో, ఇళ్లల్లో, దుకాణాల్లో హృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామ పంచాయితీలు, పురపాలక సంఘాల పరిధిలోని సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పిడిఎమ్స్ విత్తన నవధాన్యాలు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. మారుతున్న వాతావరణం, పెరుగుతున్న రసాయనికి ఎరువులు, పురుగుమందుల ప్రభావం వలన మనిషి జీవన ఈదానం పూర్తిగా మారిపోయిందని ఆయన అన్నారు. జీలుగుమిల్లి మండలం కేంద్రం- సొసైటీ లో నిర్వహించిన రైతు సాధికార సంస్థ- ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన పిడిఎమ్స్ విత్తన నవధాన్యాలు పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతులు మీద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏలూరు జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ ములుగు రవి , బీజేపీ జిల్లా నాయకులు చాట్రాయి ప్రసాద్ మండల గౌరవ అధ్యక్షులు కేవిఎల్వి ప్రసాద్ , జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , సత్యనారాయణ రాజు , టీడీపీ ప్రెసిడెంట్ సుంకవల్లి సాయి,బిజెపి పార్టీ ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు , ఎంపీటీసీ నాలి శ్రీను , ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ డే-2025 వేడుకలు.

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ డే-2025 వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు టి సి ఎస్ నుండి చల్లా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమాన్ని 2025 వ సంవత్సరంలో బి.టెక్ పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించిన 1507 కి పైగా విద్యార్థినీ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించడానికినిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. 2001 వ సంవత్సరం నుండి ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో నిరంతరం కళాశాల ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగ కల్పనలో పురోగతిని సాధిస్తూ విద్యార్థులలో భవిష్యత్తు పట్ల ఆశ పెంపొందించే విధంగా అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగ నియామకాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు,చల్లా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ బహుళజాతి సంస్థలు మరియు వివిధ మల్టీనేషనల్ కంపెనీలు తమ కళాశాల విద్యార్థుల పట్ల నమ్మకాన్ని ఉంచినందుకు సంతోషిస్తున్నామని తెలియజేసారు. తమ కళాశాల అందించే అత్యుత్తమ విద్యా విధానము మరియు విద్యార్థినీ, విద్యార్థుల కఠిన శ్రమ మా ఈ ప్రాంగణ ఎంపికల ద్వారా నిరూపితమవుతోంది అని తెలియజేసారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన కళాశాల మేనేజ్మెంట్ మరియు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం వారిని అభినందినలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం వి హరనాధ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్,వివిధవిభాగాధిపతులు, విద్యార్థినీ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఎంపీ మహేష్ కుమార్ కృషి ఫలితం.. ఆలయం నిర్మాణానికి మార్గం సుగమం..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవ తీసుకొని చేసిన కృషి ఫలితంగా ఆలయ నిర్మాణానికి మార్గం సుగమం అయింది. వివరాల్లోకి వెళ్తే.. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని కొయ్యలగూడెంలో సుమారు 60 ఏళ్ళ క్రితం గణపతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గణపతి ఆలయం నిర్మాణానికి స్వీకారం చుట్టారు. రహదారి విస్తరణలో భాగంగా ఆలయ నిర్మాణ పనులను అధికారులు నిలిపివేశారు. ఆలయం నిర్మాణం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ధూప, దీప నైవేద్యాలతో స్వామివారికి నిత్య పూజలు నిర్వహిస్తున్నప్పటికీ నిర్మాణ పనులు మాత్రం అసం పూర్తిగా నిలిచాయి. ఆలయ కమిటీ నిర్వహకులు, స్థానిక పెద్దలు గతంలో పలువురు ప్రజా ప్రతినిధులను కలిసి ఆలయ నిర్మాణానికి చొరవ చూపాలని చేసిన విజ్ఞప్తులు బుట్ట దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో ఏలూరు ఎంపీగా ఘనవిజయం సాధించిన అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, కూటమి నాయకులను వెంటబెట్టుకొని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కలిసి సమస్య వివరించారు.





నిలిచిన ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారుల నుంచి అనుమతి ఇప్పించాలని ఎంపీ కు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ తక్షణం ఉన్నతాధికారులతో మాట్లాడి ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. అధికారులు కూడా సామాజిక దృక్పథంతో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించడానికి అనుమతిచ్చారు. దీంతో కొద్దిరోజులుగా నిర్మాణ పనులు ప్రారంభించడంతో తుది దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో గణపతి యువజన సేవా సంఘం ప్రతినిధులు, కూటమి నాయకులు శనివారం ఆలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య ఏదైనా ఎంపీ దృష్టికి తీసుకెళ్లగానే తక్షణం పరిష్కరిస్తున్నారని , ఇలాంటి ఎంపీని గతంలో తామెన్నడు చూడలేదని కమిటీ నిర్వాహకులు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ మహేష్ కుమార్ అహర్నిశలు పనిచేస్తున్నారని కూటమి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మట్టా సూర్యచంద్రరావు, నీలం దుర్గారావు, రాచూరి మదన్మోహన్ యాదవ్, టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, మండల కమిటీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, కూటమి నాయకులు చింతల వెంకటరమణ, బొప్పర చినరాజు, బొలిశెట్టి వాసు, చిరువురి శ్రీనివాసరావు, సంకు మధు, సతీష్, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి నాదెండ్ల పర్యటన విజయవంతం చేయాలి ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఈనెల 22, 23 తారీకులలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పోలవరం నియోజకవర్గం పర్యటన విజయవంతం చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనసేన ఏడు మండలాల అధ్యక్షులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పర్యటన దృష్ట్యా పర్యటనను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా పర్యటన ఉద్దేశం – పోలవరం నిర్వాసితుల యోగక్షేమాల దృష్ట్యా, వారితో ముఖాముఖి అవ్వడానికి .బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరం కి వారి భూములు ఇచ్చి దేశము మెత్తం గౌరవించదగ్గ ప్రాజెక్ట్ కొరకు త్యాగం చేసినటువంటి నిర్వాసితుల స్థితిగతులు తెలుసుకోవడం కోసం పర్యటన ఉంటుందని అన్నారు. ఈ రెండు రోజుల పర్యటనలు జనసేన నాయకులు పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణ గ్రహీతలకు వయోపరిమితి పెంచాలి

## - కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




ఎస్సీ కార్పొరేషన్ రుణ గ్రహీతలకు వయోపరిమితిని పెంచాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ కోరారు. మండలంలోని రెడ్డి గణపవరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణ గ్రహీతలకు వయో పరిమితిని 50 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. 2019లో అప్పుడున్న టిడిపి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరయ్యాయని రుణాలు తీసుకునే సమయంలో ఎన్నికల కోడ్ వచ్చి ఆగిపోవడం జరిగిందని చెప్పారు. అప్పుడు 45 సంవత్సరాలుగా ఉన్న ఎస్సీ రుణ గ్రహీతలకు ఇప్పుడు 51 సంవత్సరాలు అని వివరించారు. ఈ 2025 ఎస్సీ కార్పొరేషన్ లో ఇప్పుడు ఆన్లైన్ చేసుకుంటే 51 సంవత్సరం వచ్చిందని, ఆన్లైన్లో నమోదు కావట్లే లేదని తెలిపారు. ఓసి, బీసీల రుణ గ్రహీతలకు 60 సంవత్సరాలు వయా పరిమితి పెట్టిన ప్రభుత్వం ఎస్సీలకి 50 సంవత్సరాలు పెట్టడం చాలా అన్యాయమని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకి వయోపరిమితిని 60 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్ నమోదు గడువు పొడిగించాలని, వయస్సు పరిమితిని ఎస్సీలకి 50 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు పెంచాలని దళిత ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరులో వివక్షత విడనాడాలని, అర్హులైన ఎస్సీ లందరికీ ఆన్లైన్ నమోదు చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. సత్యనారాయణ, ఎన్.సీత, కె. పెద్దిరాజు, టి.వెంకటేశ్వరమ్మ, జి.దుర్గమ్మ, కె.అనసూయ, కె. విమల, పాల్గొన్నారు

# పులి రామన్నగూడెం మాజీ సర్పంచ్ కుంజా గంగరాజు మృతి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మూడు దశాబ్దాల పాటు పులిరామన్నగూడెం గ్రామ సర్పంచ్ గా పదవిబాధ్యతలు నిర్వహించిన కుంజా గంగరాజు మృతి చెందారు. మండలంలోని పులిరామన్న గూడెంలో శనివారం మృతి చెందిన కుంజా గంగరాజు పార్థవదేహాన్ని సందర్శించి, పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు మాట్లాడుతూ కుంజా గంగరాజు పులి రామన్నగూడెం సర్పంచ్ గా 30 సంవత్సరాలు పరిపాలించి, నీతి నిజాయితీకి చిరునామాగా, భావితరాల నాయకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. గంగరాజు అనారోగ్యంతో చనిపోవడం పంచాయతీ ప్రజలకు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి. సుధాకర్ అన్నారు. మాజీ సర్పంచ్ కుంజా గంగరాజు అనారోగ్యంతో మృతి చెందాడని తెలిసిన వెంటనే జిల్లాలో ఉన్న న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, బంధువులు, పంచాయతీ ప్రజలు పెద్ద ఎత్తున పులిరామన్నగూడెం చేరుకొని నివాళులు అర్పించారు. గంగరాజు కి భార్య, ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు. ఈ పంచాయతీకి మహిళా రిజర్వేషన్ రావడం వల్ల తన సతీమణి అయినా కంజా కన్నమ్మ 10 సంవత్సరాలు సర్పంచ్ గా పని చేశారని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమం, అంతిమయాత్ర లో పార్టీ నాయకుడు పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్, కారం రాఘవ, ఉద్దండం ఏసుబాబు, పోరండ్ల శ్రీనివాస్, ఎస్ రామ్మోహన్, ఈమని మల్లిక, లత , వినోద్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బాబురావు, ప్రసాద్, పోతిరెడ్డి, చిన్నన్న, సర్పంచులు ,లక్ష్మి, ముక్కారెడ్డి, శారద, మడి శ్రీరాములు, ఎంపీటీసీలు మడకం వెంకట లక్ష్మి, కొవ్వాసు గోవిందరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు సున్నం నాగేశ్వరావు, వైయస్సార్ పార్టీ నాయకుడు ముత్తు, గ్రామ పెద్దలు, ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలూరులో "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"..



## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో కృష్ణా కాలువ లో వ్యర్థాలు తొలగించే శ్రమదానంలో పాల్గొన్న జిల్లా అధికారులు..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించ బడుతున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం" లో భాగంగా మూడవ శనివారం ఏలూరు కృష్ణా కాలువ లో గట్లపై విస్తృతంగా శ్రమ దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించడం, పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ,జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి స్వయంగా పాల్గొని శ్రమదానం నిర్వహించారు. వీరితోపాటు నగర పాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్, డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, డిఎస్ఓ ప్రతాపరెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ , రెవెన్యూ అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, స్మార్ట్ సిటీ అధికారులు సమిష్టిగా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ,జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తదితరులు కృష్ణాకాలువ గట్లపై, కాలువలోవున్న వ్యర్థపదార్థాలను స్వయంగా తీసి మున్సిపల్ ట్రాక్టర్ లో వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన గాలి, నీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారుస్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు కలిసి రావాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా శుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించాలని, జిల్లాను స్వచ్ఛ ఏలూరుగా మార్చాలన్నారు. ఏలూరులో కృష్ణ కాల్వ ఐదు కిలోమీటర్ల మేర సుబ్రహ్మణ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. కాలువలు చెత్త వేయకుండా నిరోధించేందుకు కృష్ణ కాలు పై ఉన్న బ్రిడ్జిల ఇరువైపులా మెస్ లు కట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పౌరుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతోంది. పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు శ్రమదానం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి. శుభ్రతతో పాటు సమాజ సేవ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా తీసుకెళ్లాలి" అని పేర్కొన్నారు. ఏలూరు నగరాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ , జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఏలూరులోని చారిత్రాత్మక కాలువలయందలి ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తొలగించి వాటిని మళ్లీ జీవంతో నింపి, శుభ్రమైన మరియు సుందరమైన ఆహ్లాదకర ప్రదేశాలుగా మార్పుచేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని ,ఈ ప్రాజెక్టును తొలుత కొన్ని ఎంపిక చేయబడిన ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు జరిపి, వాటి ఫలితాలను అనుసరించి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో బహుముఖముగా విస్తరించుటకు ప్రణాళిక చేస్తామని చెప్పారు. కావున స్వచ్ఛ ఏలూరు సాధన కొరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# యనమల దివ్య చొరవతో తునిలో జాబ్ మేళా
## నిరుద్యోగ యువత ఉద్యోగ సంబరం

ప్రజాభూమి తుని




కలలు కనండీ..సాకారం చేసుకోండి విజన్‌తో ముందడుగు వేయండి..మీ లక్ష్య సాధన వెనక నేనుంటా నన్నారూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యనమల దివ్య . కాకినాడజిల్లా తుని గర్ల్స్ హైస్కూల్ లో వికాస సంస్థ ఆధ్వర్యంలో మిని జాబ్ మేళాను మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుసీనియర్ నేత యనమల రాజేష్ మున్సిపల్ఇన్ చార్జ్ చైర్ పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి, మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి, జనసేన ఇన్ చార్జ్ చోడిశెట్టి గణేష్, వికాస సంస్థ డైరెక్టర్ లచ్చబాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ గంట్ల చిన్నారావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ చందక గురుమూర్తి హెచ్ ఎం నూకరత్నంలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం జాబ్ మేళా రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూ కౌంటర్లను పరిశీలించారు.ఈసందర్బంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ లక్ష్య సాధనకు విజన్ ఏర్పరచు కోవాలి, ఇదే సమయంలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే తన ముందున్న కర్తవ్యమన్నారు.అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదిన వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.ఎమ్మెల్యే యనమల దివ్య కేక్ కట్ చేసారు.గరల్స్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే యనమల దివ్యను ఘనంగా సత్కరించారు.సీనీయర్ నాయకులు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,యనమల లక్ష్మణరావు,రామచంద్రరాజు,అరిగెల నర్సింహమూర్తి, మల్ల గణేష్ కుసుమంచి సత్యనారాయణ, దంతులూరి శ్రీనివాసరాజు,పరవాడ తాతబాబు నార్ల రత్నాజీ,కుక్కడపు బాలాజీ పాల్గొన్నారు

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా రాజాల చిట్టిబాబు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు 2025 ఆర్థిక సంవత్సరము నకు బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారము నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు మళ్ళ గంగాధర్ రావు, పిల్లి బలరాముడు, బాదా జాన్ బాబు, బత్తుల రవికుమార్, రాయి అచ్యుత రామారావు లు వ్యవహరించారు. ప్రెసిడెంటు గా రాజాల చిట్టిబాబు కు 44 ఓట్లు రాగా ప్రత్యర్థి రమణం వెంకట్రావు కు 27 ఓట్లు పోల్ అయ్యాయి. వీరిద్దరి మధ్య17 ఓట్లు మెజారిటీ తో రాజాల చిట్టిబాబు విజయం సాధించారు .వైస్ ప్రెసిడెంట్ గా కాపీసేట్టి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరి గా సోము గౌరి శంకర్, ట్రెజరర్ గా పలివెల నాగేంద్ర రాజు, జాయింట్ సెక్రటరీ గా గెద్దం కామేశ్వర రావు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరి గా మంచికంటి శ్రీనివాస భారతి ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వేగి భద్రం లు గెలుపొందారు.

## జేఈఈ మెయిన్స్‌లో టైలర్ కుమారుడికి ఆల్ ఇండియా 1369 వ ర్యాంకు

ప్రజా భూమి ఆలమూరు



ప్రతిష్టాత్మకంగా జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన పేరూరి హేమ దుర్గా రామసురేష్ ఆల్ ఇండియా 1369వ ర్యాంకు సాధించాడు.చెముడులంక జిల్లా పరిషత్తు హైస్కూల్లో 10వ తరగతి చదివిన ఈ విద్యార్థి రాజమహేంద్రవరం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు.అరుదైన ఈ ర్యాంకు సాధించడం ద్వారా రామసురేష్ దేశంలో గల 31 ఎన్ఐటి కళాశాలలో సీటు పొందే అర్హత సాధించాడు. తల్లిదండ్రులు రవి,దేవి లు టైలరింగ్ పనిచేస్తూ కుమారుడిని చదివించారు. టిప్ టాప్ టైలర్ గా లంక గ్రామాలలో ఈ దంపతులు గుర్తింపు పొందారు. పేద కుటుంబానికి చెందిన రామ సురేష్ ఆలిండియా స్థాయిలో 1369వ ర్యాంకు సాధించడం పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు,చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపీటీసీ తమ్మన భాస్కరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూలం రామలింగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

## సి రాయవరంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు...




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం


ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామంలో రైతులకు పకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ పలివెల శ్రీనివాస్ ఈపి రాజబాబు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు బొట్ట సురేష్ రైతులు పలివెల చంటిబాబు పకృతి వ్యవసాయం వైపువెళ్లాలి దేశానికి రైతే వెన్ను మొక్క పకృతి వ్యవసాయం కోసం వివరించారు. ముందుగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులు రైతులు ప్రజలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు,పకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామంలో ర్యాలీగా వెళ్లి రైతులకు వివరించడం జరిగింది

## ఆదిత్య లో అథ్లెటిక్స్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో అథ్లెటిక్స్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు.క్రీడలు, విద్యావిష యకాలు, జీవిత లక్ష్యాలు మరియు



చెడు అలవాట్లను నివారించడంపై విద్యార్థులు తమ శక్తివంతమైన ప్రసంగంతో జూనియర్లను ప్రేరేపించిన ప్రసంగాలతో కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి టి. పవన్ కిషోర్ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, విజయవాడ) ను సన్మానిం చారు.ఈ సంవత్సరం 10 మంది అథ్లెట్లు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నట్లు పీజికల్ డైరెక్టర్ హెడ్ డాఎన్ రవి తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షిస్తూ సాగిన భావోద్వేగ ప్రసంగాలు, సరదా సరదా జ్ఞాపకాలు,విద్యార్దులు ప్రదర్శించిన నృత్యాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన: ప్రజాసమస్యల పరిష్కార మార్గదర్శి యనమలదివ్య

ప్రజాభూమి తుని

సమస్య మీదీ...పరిష్కార మార్గం చూపించే బాధ్యత తనదంటున్న ప్రభుత్వ విప్ యనమల దివ్య చొరవతో దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం లభిస్తుంది.ఆదేదో వినతి పత్రాలు స్వీకరించి మమ అనే తత్వం లేనేలేదు .ప్రణాళికాయుతంగా ప్రజలకు అధికారుల నుంచి జవాబుదారీ తనంతో కూడిన భరోసా ఎమ్మెల్యే యనమల దివ్య కల్పిస్తున్నారు.ఇలా ఆమె ప్రజల వద్దకు శాఖాధి పతులను రప్పించి దీర్ఘకాలికంగా నలుగుతున్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నారు. ఇలా ఆమె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభింబిస్తుంది.ఈనేపథ్యంలో తుని మండలం డి.పోలవరం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు



సమస్యల దొంతరతో వచ్చిన ప్రజల సాధక బాధలు చాలా ఓపికగా తెలుసుకున్న ఎమ్మెల్యే చాలా వరకు అక్కడికక్కడే పరిష్కారం చూపించారు.ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సత్వర పరిష్కారం చూపించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో పలు విభాగాల అధికారులు




సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు,మోతుకూరి వెంకటేష్, అరిగెల నర్సింహ మూర్తి డాక్టర్ పలకా సోమేశ్వరరావు, తమరాన రామకృష్ణ, పోతల రాంబాబు, జక్కాన రాము నాయుడు,.స్థానిక నాయకులు ,చిట్టిబాబు,పెనుపోతుల నూకరాజు అలమండ వెంకట రమణ, వాడపోయిన సాంబయ్య, పాల్గొన్నారు

# అన్నవరం కొండపైకి భారీగా మద్యం బాటిల్స్ రవాణా...

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సెక్యూరిటీ అధికారులు...**
**శుక్రవారం రాత్రి తనిఖీల్లో పట్టుబడ్డ 11 మద్యం బాటిల్స్ ఏమైనట్లు....**

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



అన్నవరం దేవస్థానం కొండపైకి వెళ్లే టోల్గేట్ వద్ద శుక్రవారం రాత్రి వాహనాలను పోలీసు హోంగార్డులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు తనిఖీలు నిర్వహించారు.ఒక వాహనంలో 11 మద్యం బాటిళ్ళు పట్టుబడ్డాయి.ఆ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వాహనాన్ని తనిఖీ అధికారులు వదిలేసినట్లు గ్రామంలో పూకార్లు శికారాలు చేస్తున్నాయి. ఇంతకీ ఆ వాహనాలా తనిఖీలలో లభించిన 11 మద్యం ఏమైనాట్లనే ఈ విషయాన్ని దేవస్థానం ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఎందుకు ఉంచినట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ 11 మద్యం బాటిల్లను హోంగార్డులు మాయం చేసినట్లు తెలుస్తుంది. పట్టుబడ్డ మద్యం బాటిళ్లు ఏమైనట్టు యాత్రికులు గ్రామ ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. అన్నవరం దేవస్థానానికి సెక్యూరిటీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న రిటైర్డ్ ఆర్మీ అధికారితో హోంగార్డులు కుమ్మక్కై మద్యం బాటిల్లను మాయం చేసినట్లు గ్రామంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. దీనిపై ఆలయ ఉన్నతాధికారులే ప్రజలకు యాత్రికులకు గ్రామస్తులకు జవాబు చెప్పవలసి ఉంది.

# సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలి-ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం

**పోలీసులు పేరు చెప్పి డబ్బులు అడిగితే ఎవరూ స్పందించవద్దు...**
**ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మి కాంతం**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



పోలీసులు పేరు చెప్పి ఫోన్ పే లేదా ఇతర డిజిటల్ యాప్స్ ద్వారా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం శనివారం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ పోలీసులమని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మండల ప్రజలు ఎవరూ పడొద్దని విజ్ఞప్తి చేశారు.అక్రమార్జనే ధ్యేయంగా ఈజీ మనీకి అలవాటు పడిపోయి ఎస్సై గారు హాస్పిటల్లో ఉన్నారని,హెడ్ కానిస్టేబుల్ కి యాక్సిడెంట్ అయ్యిందని లేదా మా కానిస్టేబుల్ ఆపదలో ఉన్నారంటూ రకరకాల కారణాలతో మిమ్మల్ని ఫోన్ పే చేయమన్నారని స్టేషన్ సిబ్బంది మాట్లాడుతున్నారంటూ ఎవరైనా ఫోన్ చేసి మిమ్మల్ని డబ్బులు అడిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని,1930 లేదా 112కి ఫోన్ చేసి ఆన్లైన్ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు కావాలని ఫోన్ పే చేయండని ఎవరని అడగరని,నకిలీ కాల్స్ చేసే వారి భరతం పట్టాలంటే ప్రజల సహకారం కూడా ఉండాలని,ఇటువంటి సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు.

# ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**వీరవరం గ్రామం లో ఏలేరు కాలువలు శుభ్రం చేసిన ప్రాజెక్టు కమిటీ చైర్మన్, ఎంపీపీ, జడ్పిటిసి, ఇరిగేషన్ అధికారులు**

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం వీరవరం గ్రామములో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఏలూరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు పెద్దాపురం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి నీటిపారుదల కాలువలు మన పొలాలకు జీవనాధారం సమృద్ధిగా పంట కోసం వాటిని శుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని రక్షించుకుందాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంట కాలువ లో ఉన్న వాటర్ బాటిల్స్, చెత్త శుభ్రం తీసి చెత్తకుండీలో వేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జన వనరుల శాఖ ఆధ్వర్యంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ నిర్వహించిందని మన ఆరోగ్యానికి పర్యావరణం శుభ్రంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో పంటలు పంది సమృద్ధిగా దిగుబడిన రావాలన్నా నీటి మరదలు శాఖ కాలవలను శుభ్రం చేసుకుని వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈరోజు ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి , జెడ్పిటిసి తోట గాంధీ , ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ముక్కొల్లు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, జగ్గంపేట డిసి నీలం శ్రీను , మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటి బాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబు, తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, కుర్ల చినబాబు వీరవరం , తామరాడ, బు, కిర్లంపూడి నీటి సంఘాల అధ్యక్షులు అనుకుల వీర రాఘవ, గౌంతిన బాబ్జి, శరకణం వీర వెంకటరమణ, తూము శ్రీరామ్ మూర్తి, తోట సర్వారాయుడు, పెద్దాపురం డిసి రాజశేఖర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ రవికుమార్ ఏ ఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏలేశ్వరం నగరం లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**పాల్గొన్న మండలంలోని క్రైస్తవ సంఘాలు**
**గ్రాండ్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ జోసెఫ్ ఆంద్రూస్..**




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలోని క్రైస్తవ సంఘాలు శనివారం ఉదయం 7 గంటల నుండి బాలాజీ చౌక్ సెంటర్ నుండి లింగవరం కాలనీ వరకు రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ జోసఫ్ ఆంద్రూస్,మండల యునైటెడ్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం సత్యానందంలు మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమంలో మండలంలో క్రైస్తవ సంఘాలన్ని కలిపి స్థానిక లింగవరం కాలనీ వరకు యవ్వనస్తులు,వృద్ధులుమహిళలు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ తెల్లని వస్త్రాలు ధరించి, తెల్లని జండాలతో రన్ ఫర్ జీసస్ అంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి క్రైస్తవుడికి ప్రభువైన ఏసుక్రీస్తు కృప వారిపై ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంటాట ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాయ్ కుమార్, ఇమ్మానియేల్,జాషువా డానియల్, ఎలీషా,అబ్రహం,సుజ్ఞానరావు తదితర క్రైస్తవ సంఘాలు,సంఘ కాపరులు పాల్గొన్నారు.



## ఘనంగా రన్ ఫర్ జీసస్




ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం జగ్గంపేట గ్రామం లో పుర వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ ఏసు క్రీస్తు గత 2025 సంవత్సరాల క్రితం ఈ లోకం లో జన్మించి మానవుల కొరకు తన రక్తాన్ని కార్చిన రోజు ను గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటూ ఆయన మరణించి 3 వ రోజున పునరుద్ధరణ వచ్చిన రోజు ను ఈస్టర్ గ జరుపుకుంటాం. దీనిలో భాగంగానే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. క్రైస్తవుల ఐక్యత చాటడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. క్రైస్తవుల అందరం శాంతి యుతంగా ఉంటాం. అందరి కోసం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఏపీయూ డబ్ల్యూజే జిల్లా సెక్రటరీగా దేవవరపు అర్జున్

ప్రజా భూమి తుని



యువ జర్నలిస్ట్ దేవవరపు కృష్ణార్జున రావు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కాకినాడ జిల్లా సెక్రెటరీగా ఎంపికయ్యారు.ఇవాళ జిల్లా నేతల సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది.ది తుని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా విశేష సేవలందించిన అర్జున్ సేవలు జిల్లా స్థాయిలో అవసరాన్ని గుర్తించిన జిల్లా నాయకత్వం అర్జున్ వైపు మొగ్గు చూపింది త్వరలో జరగునున్న యూనియన్ సమావేశంలో అర్జున్ పేరును అధికారికంగా ప్రకటించనున్నారు.అర్జున్ నియామకంపై సీనియర్ జర్నలిస్టు పసగడుగుల రాంబాబు,డీఎస్ఎస్ ప్రభాకర్,మధు, ఎన్వీ,బెక్కం శ్రీను,బోడపాటి ప్రవీణ్ చక్రవర్తి పప్పు గంగాధర్, సాగర్,మాసా వెంకట రమణ,పారుపల్లి నవీన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

ప్రజాభూమి

రాజమహేంద్రవరం,

# కిడ్నీ భాధితునికి గుడ్ సీడ్ ఫౌండేషన్ రూ.15 వేలు ఆర్థిక సాయం

ప్రజాభూమి అమలాపురం



అల్లవరం మండలం దేవగుప్తంలోని నల్లగుంట గ్రామానికి చెందిన పెనుమాల వీర వెంకట సత్య నారాయణకు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నకిడ్నీ బాధితునివిషయం తెలుసుకున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు పెనుమాల వీర వెంకట సత్యనారాయణ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. శనివారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో రమణారావు రూ. 15 వేల చెక్కు ను వీర వెంకట సత్యనారాయణకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు వీర వెంకట సత్యనారాయణ, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో దాకారపు మహేష్ దడాల అంబేద్కర్ విప్పర్తి దుర్గాప్రసాద్ చిలకపాటి సతీష్ బొంతు చంటి నెల్లి దుర్గాప్రసాద్, విప్పర్తి ప్రసాద వబడుగు నరేష్,బండారు సుజన,దాకారపు జయప్రకాష్,బండారు విఘ్నేష్ పందిరి సుబ్బరావు కంచర్ల జాన్సన్నేరేడుమిల్లి శ్రీనివాసరావు గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంకులద్వారా13508.04 కోట్ల రుణసదుపాయంతో నాబార్డు రుణ ప్రణాళిక విడుదల

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు సంబంధించి నాబార్డ్ ఋణ ప్రణాళికను శనివారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విడు దల చేశారు.జిల్లాలో 2025 -26 సంవత్సరానికిగాను జాతీయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) రుణ ప్రణాళిక విడుదల చేయడం జరిగిందన్నారు వ్యవ సాయ మరియు అనుబంధ రంగాలలో బ్యాంకుల ద్వారా రూ.13508.04 కోట్లు రుణ సదుపాయాల అవకాశాలతో కూడిన రుణ ప్రణాలికను రూపొందించడం జరి గిందని తెలిపారు. వ్యవసాయ మరియు పంట రుణాలకు రూ.5748 .52 కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల కొరకు రూ. 5091. 28 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు మిగతా రుణాలను విద్య, గృహ, సంప్రదాయ శక్తి వనరుల తదితర రంగాలకు కేటాయించనట్లు నాబార్డ్ డి.డి.యం, డాక్టర్.వై.యస్. నాయు డు తెలిపారు. ఈ కార్యక్రంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, ఇతర బ్యాంకు మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చక్కెర వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ చప్పిడి


ప్రజాభూమి,కాజులూరు.



ప్రతి ఒక్కరూ మధుమేహ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి ఈ షుగర్ పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .హెల్త్ అవేర్ సంస్థ పిఎన్జి కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్, న్యూరోపతి పరీక్షల శిబిరం నిర్వహించారు .ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు , పాదాలు న్యూరోపతి గురించి పరీక్షలు నిర్వహించారు అలాగే కాలేయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆసమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని జంక్ ఫుడ్స్ కొవ్వు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని ఫ్యాటీ లివర్ అలాగే హెపటైటిస్ బి ఎక్కువగా ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్త వహించాలని ఏదైనా లివర్ సంబంధించిన రుగ్మతలు వచ్చినప్పుడు వెంటనే గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యుని సంప్రదించాలని ఈ సందర్భంగా చప్పిడి తెలియజేశారు .కార్యక్రమంలో పి అండ్ జి కంపెనీ ప్రతినిధులు నాగమణి శ్యామల భవాని దుర్గ హెల్త్అవేర్ కోశాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద సిసిటివి కెమెరా ఏర్పాటు.

ప్రజాభూమి,కాజులూరు



కాకినాడ జిల్లా ఎస్ పి జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహాల వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనే పిలుపు మేరకు గొల్లపాలెం ఎస్ ఐ ఎం మోహన్ కుమార్ గ శెలపాక యూత్, పెద్దలతో మాట్లాడి డా బి అర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసారు. గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ సూచనలు మేరకు వెంటనే స్పందించిన శెలపాక యూత్, పెద్దలు శనివారం ఇక్కడ సిసిటివి కెమెరాని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ఇదే తరహాలో మండలంలో ఉన్న అన్ని అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆయా చోట్ల సంబంధిత సభ్యులు, ఆపేటలేదా గ్రామా పెద్దలు చొరవ తీసుకొని సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయించుకోవాలని గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్ కోరారు .గతంలో చీకట్లవారి పేట, బందనపూడి గ్రామాలలో కూడా సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# హసన్ బాధలో స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ఈ వ్యర్థాల ప్రత్యేక నివారణ కార్యక్రమం శనివారం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో



నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సర్పంచ్ అద్యక్షతన గ్రామ సభ నిర్వహించి గ్రామస్థులకు ఎలక్ట్రానిక్ వస్తువుల నివారణ కొరకు అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ మనం మన ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం సమాజ హితం కోసం పాటుపడినట్లేనని, మనం చేసే ఇటువంటి చిన్న చిన్న స్వచ్ఛత కార్యక్రమాలు సమాజానికీ ఎంతో మేలు చేకూరుస్తుందని తద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చుని తెలియజేశారు. అనంతరం సచివాలయం సిబ్బంది,గ్రామస్థులు జెడ్ పి పి హెచ్ స్కూల్ విద్యార్థులతో కలిసి "ఈ వెస్ట్ ను తగ్గించు భవిషత్ ను రక్షించు"అను నినాదంతో గ్రామ ప్రజలకు అవగాహన కలుస్తూ ర్యాలీ నిర్వహించారు.అందరూ కలిసి మానవహారం చేయగా పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామ బీజేపీ నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్ వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు,సచివాలయం పంచాయతీ ఇతర సిబ్బందితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర కార్య క్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరు భాగస్వామ్యం అవసరమని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ సురక్షిత పద్ధతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని దీనిలో భాగంగా ఈ మూడో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకర ణ రీసైక్లింగ్ విధానాలపై అవగాహనను పెంపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం స్థానిక గడియారపు స్తంభం సెంటర్ వద్ద పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ఇతివృత్తంతో చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- 2047' సంక ల్పంలో భాగంగా ప్రభుత్వం ప్రతినెలా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వ హిస్తోందన్నారు. ఇందు లో భాగంగా ఇ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయ డంపై ప్రభు త్వం దృష్టి సారించిందన్నారు. .ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతోం దని మున్సి పాలిటీల్లో ఉన్న ఆర్ ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్లను ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా మార్చను న్నట్లు ఇళ్లు, దుకాణాల్లో ఉన్న పాడై పోయిన మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఎప్పటిక ప్పుడు సేకరణ ప్రక్రియ చేపట్టి ఇకపై రీసైకిలింగ్ చేయడం జరుగుతుంద న్నారు. స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు మాట్లా డుతూ ఇప్పటి వరకు ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ డిస్పోజల్ పై అవగాహన తక్కువగా ఉండేదని ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం విపరీతంగా పెరిగిందని వీటిని శాస్త్రీయ విధానంలో డిస్పోజల్ చేస్తూ అటు విలువైన ఎ దా ర్థా ల న ు సేకరించడంతోపాటు హానికర పదార్థాల నుండి పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధం అయ్యిందన్నారు ఆ దిశగా ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకొని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వాహనాల ద్వారా మున్సిపల్ అధికారులు తరలించి ఇకపై డిస్పోజల్ చేస్తారని ఆయన స్పష్టం చేశారు .. స్థానిక ఆర్డిఓ కే మాధవి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ డిస్పో జల్ కు సంబంధించి శాశ్వతమైన విధానం అమల్లోకి రానున్నదని ఆ దిశగా ప్రజలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించి సహకరించాలని సూ చించారు. కంపోస్ట్ ఎరువులను పంపిణీ చేశారు చివరిగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కే సూర్యనారాయణ రావు, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు తదిత రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కంబాల అభినందనలు

**ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తాను...**

**20 వేలు రూపాయలు ప్రోత్సాహం అందజేత..**

ప్రజా భూమి గోకవరం :





చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తానని , విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు శనివారం కళాశాలకు వెళ్లి ఆ విద్యార్థులను అభినందించారు. కళాశాలలోని మొదటి ఎంపీసీ చదువుతున్న నందూరి నాగ సూర్యచక్ర, 470 కి గాను 455 మార్కులు సాధించింది. అలాగే సెకండ్ ఇయర్ బైపిసికి చెందిన కొతూరి విజయ కుమార్ 1000 కి గాను 979 మార్కులు సాధించారు. వారిని సత్కరించి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున నగదును కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఏదైనా సాధించగలరని అని ఈ ఫలితాలను చూస్తే అర్థమవుతుందన్నారు. ఇందులో విద్యార్థిని నాగ సూర్యచక్ర ఆర్థికంగా వెనకబడి అనేక సమస్యలతో ఉన్నప్పటికీ వాటన్నిటిని లెక్కచేయకుండా మానసిక ధైర్యంతో నిలబడి మంచి ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన కంబాల శ్రీనివాసరావు ఉన్నాడని గుర్తుపెట్టుకోవాలన్నారు. మీకు ఎప్పుడు ఏ సహాయం కావలసిన చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వెల్లడించారు. పలు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందజేయడం జరిగిందన్నారు. మన భారతదేశం, మన చరిత్ర చాలా గొప్పదని, మన దేశం విశ్వ గురువుని అన్నారు. మతం అనేది జీవన విధానం అని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు కుల, మతాలకు తావు లేకుండా మనమందరం భారతీయులనే భావనతో మెలగాలని సూచించారు.. గోకవరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా నేనుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేనసభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, ఉంగరాల మణిరత్నం, ప్రగాడ ప్రభ, కరణం కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ కే. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# నేడు మంత్రి సుభాష్ చేతుల మీదుగా పలు కార్యక్రమాలు ప్రారంభం.

ప్రజాభూమి,రామచంద్రపురం .



రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆదివారం పలకరామాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.ఉదయం 8.30 గంటలకు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం (హౌసింగ్ బోర్డ్ కాలనీ) ఆ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9.30 గంటలకు రామచంద్రపురం పట్టణంలోని వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్, కెటిసి ఎడ్యుకేషనల్ ఇనిట్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగే మెగా ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3. 00 గంటలకు రామచంద్రపురం పట్టణంలోని రత్నంపేట నందు డా.శ్రీహరి చౌదరి హాస్పిటల్ ఎదురుగా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.సాయంత్రం 4.00 గంటలకు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో చంద్రన్న ఉద్యోగ భవన్ ఛాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొంటారని పేర్కొన్నారు.

# ఎయిటెడ్ పాటశాల ల్లో పేధవిద్యార్థులకు సీట్లు కేటాయింపు

## జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో .ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించడాం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా అన్నారు. కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభు త్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు 2025%-%26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠ శాలల్లో 25 శాతం సీట్లు కేటాయించేందుకు విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం ముందుగా ఈ నెల 19 నుంచి 26 వరకు సీఎస్ఈ వెబ్ పోర్టల్లో ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్మెంట్లు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నా రు. వచ్చే విద్యా సంవ త్సరంలో ఒకట వ తరగతిలో అర్హులైన చిన్నారులు ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పించేందుకు విడుద లైన నోటిఫికేషన్ను అర్హు లైన పేద విద్యార్థులకు చక్కని అవకాశమన్నా రు. ప్రైవేట్, ఆన్ ఎయి డెడ్ పాఠశాలల్లో ఐబీ/ఐసీఎస్ఈ / సీబీఎస్ఈ/ స్టేట్ సిలబస్ అమలవు తున్న పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయిం చాల్సి ఉందన్నారు. ప్రైవేట్/అన్ ఎయిడెడ్ పాఠశాలలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకో వాలన్నారు. ఈ నెల 28 నుంచి మే 15వ తేదీ వర కు అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు సీ ఎస్ ఈ.ఏ పీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారుదరఖాస్తు చేసుకునే సమయం లో వారి నివాసానికి ఒక కిలోమీటరు పరిధిలోని వివిధ పాఠశాలలను ఎంపిక చేసుకునే వీలుందన్నారు. ఒక కిలోమీటరు పరిధిలో వారు కోరుకున్న పాఠశాలలు లేకుంటే మూడు కిలోమీటర్ల పరిధిలో ఎంపిక చేసుకోవాలన్నారు. డిజ్ అడ్వాన్టేజ్ గ్రూపు లైన అనాధలు, హెచ్ఐవీ ఎఫెక్టెడ్, దివ్యాంగుల వారికి ఐదు శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, బీసీలు, మైనార్టీలు, ఇతరులకు ఆరు శాతం సీట్లు కేటాయిస్తారన్నారు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.20లక్షలు, పట్టణ ప్రాంతాల వారు రూ.1.44 లక్షల ఆదాయానికి మించి ఉండకూడద న్నారు ఆసక్తి ఉన్న అర్హులైన వారికి దరఖాస్తు విషయంలో గ్రామ సచివా లయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లు సహాయం చేస్తారన్నారు. అలాగే మండల విద్యాశాఖ కార్యాలయాల్లో దీనికి సంబంధించి హెల్ప్ డెస్క్ ఉందని. మరిన్ని వివరా లు తెలుసుకునేందుకు సమగ్ర శిక్షా ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ డి.రమేష్ బాబు 85550 93096 నంబరును సంప్ర దించాలన్నారు.

# పారిశుధ్య నిర్వహణ మన అందరిబాధ్యత.పారిశుధ్యం నిర్వహణ నిరంతర ప్రక్రియ.

**పారిశుధ్యంపై గళం విప్పిన పురప్రజలు.**

**ఆర్డిఓ దేవరకొండ అఖిల**

ప్రజాభూమి,రామచంద్రపురం.




నిత్యజీవితంలో పారిశుధ్య నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియ అని దాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం పురపాలక సంఘం కార్యాలయం వద్ద భారీ స్థాయిలో పట్టణ ప్రజలు ,అధికారులు , బారీగా చేరుకుని పారిశుధ్య నిర్వహణపై గళం విప్పారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం ఈ కార్యక్రమం రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి అన్నా కాంటీన్ వరకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవరకొండ అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యం ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ అఖిల మాట్లాడుతూ పట్టణ స్థాయిలో పారిశుధ్య నిర్వహణ సంతృప్తి కరంగానే ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయికి వచ్చేసరికి ఆశించినంత మేర ఫలితం ఉండడం లేదని అన్నారు.. ప్రభుత్వాలు మారిన, పేర్లు మారిన పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ అని అఖిల పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ప్రజలు అవగాహన కలిగించుకోవడంలేదన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటింటికి వస్తున్నారని వారికి చెత్తను నేరుగా అందించి పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి నాయుడు, మున్సిపల్ మేనేజర్ పి ఎస్ ఆర్ మూర్తి,జూనియర్ కాలేజీ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, డ్వాక్రా మహిళలు, తదితరులు భారీస్థాయిలో తరలివచ్చి పాల్గొన్నారు.

# పార్టీకి ప్రజలకు మధ్య వారదులు కె ఎస్ ఎస్ సారధులు.

## టిడిపి సీనియర్ నేత గన్ని కృష్ణ

ప్రజాభూమి, రామచంద్రపురం.



తెలుగుదేశం పార్టీకి ప్రజలకు మధ్య వారదులుగా కుటుంబ సాధికారక సారధులు క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీను బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు మంత్రి తండ్రి సత్యం , గన్ని కృష్ణ లు పిలుపునిచ్చారు. కుటుంబ సాధికార సారధుల ద్వారా పార్టీను బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా ఉపయోగపడుతుందని సత్యం,రామచంద్రపురం సంస్థా గత ఎన్నికల అబ్జర్వర్ గన్ని కృష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలతో శనివారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సాధికార సారధుల ప్రక్రియ విజయవంతంగా సాగిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను, కార్యకర్తలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కె ఎస్ ఎస్ కార్యక్రమం విజయవంతంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ తో సమాజానికి ప్రమాదం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఈ వేస్ట్ తో ప్రజలు సమాజానికి చాలా ప్రమాదమని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలతో పాటు అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహించారు. రంగసముద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు తడి పొడి చెత్తలను వేర్వేరుగా అందచేయాలని సూచించారు. వ్యర్థ పదార్థాలను వీధుల్లో వేయవద్దని దుకాణదారులకు అవగాహన కల్పించారు.గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించారు.

## ఒంటిమిట్ట ఫారెస్ట్ బంగ్లా "స్వచ్ఛ ఆంధ్ర"లో శుభ్రత కార్యక్రమం

ప్రజా భూమి ఒంటిమిట్ట:




"స్వచ్ఛ ఆంధ్ర" మిషన్ కింద, డీఎఫ్ఓ వినోద్ కుమార్ ఐఎఫ్ఎస్ వారి ఆదేశాల మేరకు శనివారం నాడు ఫాస్ట్ బంగ్లా పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది ప్రకృతిని పరిరక్షిస్తూ ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంచడం, మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు వన విహార ప్రాంతం, నడిచే మార్గాలు, పర్యాటక ప్రాంతాలు, మరియు చెట్ల కింద పడేసిన ప్లాస్టిక్, బాటిళ్లు, మరియు ఇతర మలినాలను తొలగించారు. స్థానిక గ్రామస్తులకు మరియు సందర్శకులకు శుభ్రత అవసరం, ప్లాస్టిక్వినియోగానికి ప్రత్యామ్నాయాలు, చెత్త పారవేసే సరైన మార్గాలపై అవగాహన కల్పించారు. చెట్లకు నీరు పోయడం, మొక్కలు నాటడంఅడవిని పరిరక్షించే చర్యల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగింది. వాలంటీర్ల భాగస్వామ్యం:ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, గ్రామస్తులు కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.వనమూల్యాలపై ప్రజల్లో అవగాహన పెరిగింది. పర్యాటకుల అభిప్రాయం మెరుగుపడింది.శుభ్రత పాటించాలన్న ఆవశ్యకతపై సామూహిక చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ టీ బాలసుబ్రమణ్యం డిప్యూటీ రేఖ ఆఫీసర్ నాగు నాయక్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బ్రహ్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాదుల్లాని పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొంది తన కుడికాలు కోల్పోయిన గొడుగు బాదుల్లా తన ఇంటికి వచ్చారు వైఎస్ఆర్ ప్రభుత్వంలో మంచి వాలంటరీగా పనిచేస్తూ అందరితో మంచి పేరు సంపాదించుకున్న గొడుగు బాదుల్లా (30) చిన్న వయసులోనే ఒక కాలు కోల్పోవడం జరిగింది ఇతనికి భార్య దస్తగిరి అమ్మ (22) ఇద్దరు ఆడపిల్లలు ఒక పాపకు (2) సంవత్సరాలు మరో పాపకు 4 నెలలు గల పిల్లలు ఉన్నారు. గుంటూరు హాస్పిటల్ నుంచి వచ్చిన వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహంకు వెళ్లి పరామర్శించారు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త రమణారెడ్డి , జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నర్సింహులు, వెంకటరెడ్డి, మస్తాన్ బాబు, బాదుల్లా, గురువిరెడ్డి హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చేసరికి దాదాపు తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు అయినదని బాదుల్లాఅన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే కాల్ కోల్పోవడం చాలా బాధాకరమని . భార్య చిన్న పిల్లలను చూసి బాధపడ్డారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసే దానికి తప్పకుండా కృషి చేస్తామని వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## పోరుమామిళ్ళ ఫారెస్ట్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత

ప్రజాభూమి పోరుమామిళ్ల:




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో శనివారం ప్లాస్టిక్ వ్యర్థాలను మరియు పరిసరాలను శుభ్రం చేయడమైనది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు , సెక్షన్ అధికారులు మరియు బీట్ అధికారులు కరుణాకర్, భారతి, రామాంజినేయులు, రత్నశుబాసిని, సుజాత, డాగ్ స్క్వాడ్ హాసన్ భాష మరియు ప్రొటెక్షన్ ఫోర్స్ పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ నందు పాలీసెట్ నమూనా పరీక్షలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం లోని రవణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మాక్ పాలీసెట్ (నమూనా పరీక్షలు) ప్రారంభం చేశారు. ఈ నెల 25 న ఏపీ ఆర్ జేసీ, 30 న పాలీసెట్ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రవేశాలకు ప్రణాళిక ప్రకారం ఉచిత కోచింగ్ నందు శనివారం మాక్ పాలీసెట్ పరీక్షలు మొదలు పెట్టారు. ఈ పరీక్షలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని సీనియర్ విశ్రాంత అధ్యాపకులు రామసుబ్బా రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షు లు మాట్లాడుతూ విద్యార్థుల లో పోటీ పరీక్షలలో ఉత్సాహం, అవగాహనా నింపేందు కోసం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే పలు రకాల నమూనా ప్రశ్న పత్రాలు తయారు చేసి ఈ నెల 28 వరకు ప్రతిరోజూ నమూనా పరీక్షలు నిర్వహించి అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతు లు ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియో గం చేసుకోవాలని వారు కోరారు.

## ఈ వ్యర్థాల పట్ల అవగాహన కలిగి ఉండుట మన బాధ్యత

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా "స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "ఈ వ్యర్థాల పట్ల అవగాహన కలిగి వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను, తిరిగి వినియోగించుటలో ఉన్న పద్ధతులను" ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల మీద స్లొగన్స్ తయారు చేసి విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దెబ్బ తిన్న అరటి తోటలను పరిశీలించిన తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్

### -మారెడ్డి జోగిరెడ్డి ,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి

ప్రజాభూమి ,వేముల





వేముల మండలం లోని వేల్పుల గ్రామంలో ఈదురు గాలులు కు దెబ్బతిన్న అరటి తోటలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి , తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి, మండల టీడీపీ పేర్ల శేషారెడ్డి వేల్పుల టిడిపి నేత సుధాకర్ రెడ్డి టిడిపి నాయకులతో కలిసి పరిశీలించి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ఈదురు గాలులకు పడిన అరటి తోటల గురించి సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అని పేర్కొన్నారు .నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం హెక్టార్ కి 35 వేలు ,మొక్కలు నాటు కోవడానికి కూడా పరిహారం అందజేస్తామని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. నష్టపోయిన రైతాంగానికి రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తామని అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తంమని హామీ ఇచ్చిన మారెడ్డి జోగిరెడ్డి పార్థసారథి రెడ్డి రాజకీయాలతో సంబంధం లేకుండా .అరటి తోటలు నష్టపోయిన రైతుల పేర్లు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేముల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నడం జరిగింది..

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి

ప్రజాభూమి ,వేముల



వేములలో ర్యాలీ నిర్వహించారు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా తెదేపా , ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ చైర్మన్ వల్లెపువెంకటేష్. జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ నాగిరెడ్డి . స్వచ్ఛతహి సేవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత గా భావించి ప్రజలలో పరిశుభ్రత పైన సామజిక చైతన్యం కల్పించాలని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం గ్రామాల పరిశుభ్రతకు పారిశుద్ధ్య అంశాల పై డ్వాక్రా మహిళలకు అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు.స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం వద్దు జ్యూట్ బ్యాగులు ముద్దు నినాదం పైన అవగాహన కల్పించారు. భారత సమాజం లో ఒకసారి వినియోగించి పారవేసేటువంటి ప్లాస్టిక్ వస్తువులు బ్యాగులు, బాటిల్స్ గ్లాసులు ప్లాస్టిక్ సంచులు వలన సముద్ర జలాలు కలిసితమై సముద్ర జీవరాసులపై ప్రతికూల ప్రభావం చూపి పర్యావరణలో అసమానతలు ఏర్పడి భూ చర జీవరాసులపైన ప్రకృతి పైన దుష్ప్రభావం చూపుతుందని తత్ఫలితంగా క్లైమేట్ ఛాలెంజస్ ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని బయోడిగ్రేడబుల్ వస్తువులను బ్యాగులను వాడడం ద్వారా పర్యావరణ పరిరక్షణ చేయవచ్చని తెలిపారు. ప్రతి స్వయం స్వయం సహాయక సంఘంలో గ్రామ సమాఖ్యలలో డ్వాక్రా మహిళలకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంపైన పరిసరాల పరిశుభ్రత ఇంటి ఆవరణల పరిశుభ్రత గ్రామంలోని వ్యక్తిగత స్వచ్ఛత మొదలైన అంశాల పైన తెలియజేయడం జరిగింది .

## స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల పంచాయతీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు తడి పొడి చెత్తలను వేర్వేరుగా అందచేయాలని సూచించారు. వ్యర్థ పదార్థాలను వీధుల్లో వేయవద్దని దుకాణదారులకు అవగాహన కల్పించారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవిశంకర్ రెడ్డి పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలో కొత్త చట్టాలు అమలు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ట్రాఫిక్ నిబంధనలో కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు సిబ్బంది మలకత్తువ వద్ద ట్రాఫిక్ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, తెలపడం జరిగింది. పట్టుబడితే వేయి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. గతంలో 100 రూపాయలు జరిమానం ఉండగా కొత్త చట్టం ప్రకారం వేయి రూపాయలు జరిమానా పెరిగిందన్నారు.

## ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే ఒక మందిరం శ్రీ సరస్వతీ విద్యా మందిరం

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే ఒక మందిరం శ్రీ సరస్వతీ విద్యా మందిరం అనిమాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో ప్రార్థనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజర య్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ ,విలువలతో కూడిన విద్య, ఉత్తమ పౌరుడిగా (విద్యార్థిగా) తీర్చిదిద్దే ఒక మందిరం అదే శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలన్నారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి ఎటువంటి చెడు మార్గాలు ఎంచుకో కుండ మంచి మార్గం ఎన్నుకోవాలని సూచించారు. మనం సమాజం నుంచి ఎన్నో రకాలుగా సేవలు పొందుతున్నాము,అదే విధంగా సమాజానికి మన వంతుగా సేవ చేయాలి అని అన్నారు. అంతేకాకుం డా చేసే వృత్తిలో నిజాయితీగా ఉంటూ సామాజిక బాధ్యత గల పౌరుడిగా ఎదగాలి అని ఆయన అన్నారు. చివరిగా ఆయన పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు,ఆచార్యులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ప్రచారం

### - ప్లస్ టూ హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె





ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ప్రచారాన్ని ప్రారంభించినట్లు జడ్పీ బాలికల ప్లస్ టూ హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని క్రిష్టియన్ కాలనీ ప్రాంతంలో తమ పిల్లల ఉజ్వల, ఉన్నత భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిన తమ ప్లస్ టూ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అలాగే పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు యూనిఫాం, తల్లికి వందనం కింద రూ.15 వేలు అందుతుందన్నారు. దీంతో పాటు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం ఈ ఏడాది నుంచి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. విశాలమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, ఐఎఫ్పీ ప్యానెల్ ద్వారా విద్యా బోధన, స్టడి మెటీరియల్, స్టడి అవర్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీజీటీ ఉపాధ్యాయులు వెంకట్, కృష్ణవేణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని చితక బాదిన కరస్పాండెంటు తృటిలో తప్పిన ప్రాణాపాయం

ప్రజాభూమి పోరుమామిళ్ల:





మంచి సత్ప్రవర్తన నేర్పించి విద్యా బుద్ధులు నేర్పించి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాల్సిన ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ లు కర్కశంగా కర్కోటకులుగా మారి చేయని తప్పును చేసినట్లు చిత్రీకరించి దోమతెర కట్టే విరిగిపోయేలా చితక బాదారు. తృటిలో ప్రాణాపాయం నుండి ఆవిద్యార్థి తప్పించుకున్నారు.కడపజిల్లాళపోరుమామిళ్ల మండలం రంగసముద్రం హరిజనవాడకు చెందిన బైనేని హర్షవర్ధన్ తండ్రి రామదాసు అనేవిద్యార్థి పోరుమామిళ్ల పట్టణంలోని ఆర్సీఎమ్ చర్చి ఆధ్వర్యంలో నడుపుచున్న హెూలీ రోసరి ఇంగ్లిషు మీడియం పాఠశాల లో 8వ తరగతి చదువుచున్నారు. శనివారం ఉదయం పాఠశాలకు వెళ్ళగా సుమారు 10గంటల సమయంలో పాఠశాల కరస్పాండెంటు పాదర్ జి.సుధాకర్, హిందీ పండిట్ చిన్నయ్య ద్వారా క్లాసులో ఉన్న హర్షవర్ధన్ తన రూమ్ కు పిలిపించారన్నారు. ఎందుకుపిలిచారో తెలియదు. ఒక్కసారిగా అరుస్తూ ఎప్పుడో స్కూల్ ప్రారంభంలో విరిగీ పోయిన ప్యాన్ ను ఇప్పుడు నీవు విరగ గొట్టావు అంటూ దోమతెర కట్టే విరిగేలా వీపు, కాళ్ళు, చేతులపై చితక బాది ప్రాణాలు పోయేలా కొట్టారని విద్యార్థి వాపోతున్నారు. నేను ఏ తప్పు చేయలేదని బ్రతి మాలిన వినకుండా కొట్టి బలవంతంగా నేను ప్యాన్ విరగ గొట్టినట్లు తెల్ల కాగితంపై రాయించుకున్నారన్నారు. ఈవిషయాన్ని ఎక్కడైనా బయట గాని, తల్లిదండ్రులు, బంధువులకు చెబితే నీకు టిసి ఇచ్చి పంపుతామని బెదిరించారన్నారు. ఇంటికెళ్లి జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తల్లిదం డ్రులు ఎందుకు కొట్టావని కరస్పాండెంట్ ను అడిగితె అక్కడే ఉన్న పిఇటి ఉపాధ్యాయుడైన గోవర్ధన్ ఏమి కేసులు పెట్టు కుంటారో ఎమిపీకుతారో పీక్కోండని ఆగౌరంగా అసభ్యకరమైన పదజాలంతో దూషించారన్నారు.

నాకు శరీరమంతా గాయాలతో వాపుతో ఉన్నదన్నారు. నాకు ఏమో ప్రాణా పాయం అయ్యేటట్లు ఉన్నదని కన్నీటి పర్యంత మయ్యారు. ఏదైనా ప్యాను విరిగితే తల్లిదండ్రులకు తెలిపి దానికి అయ్యే ఖర్చు రాబట్టాలి కానీ ఇలా ప్రాణాలు పోయేలా వెదురు దోమతెర కట్టెలు విరిగేలా ఒళ్లంతా గాయాలతో కొట్టడం ఏమిటని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నాప్రాణాలు కాపాడాలని విద్యార్థి, తల్లిదండ్రులు పోరుమామిళ్ళ పోలీసులను ఆశ్రయించారు.

## గ్యాస్ ప్రమాదాలపై హాస్పటల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా మార్కాపురం లోని కంభం రోడ్డు నందు గల ప్రజా వైద్యశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా హాస్పిటల్ నందు జరుగు అగ్ని ప్రమాదాల గురించి వారికి అవగాహన కల్పించి, అవి జరగకుండా ముందు జాగ్రత్త చర్యలను వారికి సూచించడం జరిగింది. ఒకవేళ అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు హాస్పిటల్ నందు ఉన్న వృద్ధులను, పిల్లలను, రోగులను సురక్షిత ప్రదేశానికి ఎలా తీసుకురావాలో అనేక రకాల రెస్క్యూ మెథడ్స్ ను హాస్పిటల్ సిబ్బందికి మాక్ డ్రిల్ ద్వారా వారికి చేసి చూపించడం జరిగింది. ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా ఏజాగ్రత్త చర్యలు పాటించాలో వారికి తెలియజేయడం జరిగింది. ఫైర్ నీ ఏవిధంగా వాడాలో వారికి చూపించడం జరిగింది. తదుపరి వారికి పాంప్లెట్స్ ను పంచడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ప్రజా వైద్యశాల గౌరవ డాక్టర్. లక్ష్మీ రెడ్డి.హాస్పిటల్సిబ్బంది,మార్కాపురం అగ్నిమాపక అధికారి రేగలగడ్డ రామకృష్ణ మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల: ఆవోపాఆధ్వర్యంలో భోజన వితరణ

ప్రజాభూమి మార్కాపురం



ఆర్యవైశ్యఅఫీషియల్స్ అండ్ప్రొఫెషనల్. అసోసియేషన్ (ఆవోపా) ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు. పశ్చిమ ప్రకాశం మార్కాపురంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామిబ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆవోప వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద. వితరణ కార్యక్రమం జరిగింది. 2017 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 1000 మంది పైగా భక్తులకు గరుడ వాహన సేవ రోజు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాము. ఈ కార్యక్రమం తో పాటు రథసప్తమి రోజు సాయంత్రం అల్పాహారాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాము. అదేవిధంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని మూడు మండలాల పరిధిలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని ప్రెసిడెంట్ మరియు అన్న ప్రసాద వితరణ కమిటీ కన్వీనర్ చీదెళ్ళ లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విధంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నాము. అదేవిధంగా చలికాలంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం, చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గుడిపాటి వెంకట సుబ్రహ్మణ్యం, ట్రెజరర పెరుమళ్ళ కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న మనకొండ వెంకట సుబ్బారావు మరియు కార్యవర్గసభ్యులురామసుబ్బారావు, రామకృష్ణ, రామారావు, కేశవరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్సీపీ ఆశయ సాధనే లక్ష్యం..!

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైసీపీ తరపున సమిధనై పోరాడుతా..

### వైసీపీ నరసింగాపురం పంచాయతీ నూతన అధ్యక్షుడు మించాల ప్రవీణ్ కుమార్..

ప్రజాభూమి,చంద్రగిరి:



వైఎస్సార్సీపీ పార్టీ ఆశయ సాధనలో సమిధనై పోరాడుతానని నరసింగాపురం పంచాయతీ వైసీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మించల ప్రవీణ్ కుమార్ తెలిపారు. గత 13 ఏళ్లుగా పార్టీ ఉన్నతికి ప్రవీణ్ విశిష్ట సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యుడిగా అవకాశం కల్పించారు. ఈ క్రమంలో మరోమారు ఆయన సేవలు అవసరమని గుర్తించిన వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్, నరసింగాపురపంచాయతీ అధ్యక్షుడిగా నియమించారు.

**-పదవులకన్నా పార్టీ అభివృద్ధే లక్ష్యం..** పేదల పార్టీగా గుర్తింపు పొందిన వైసిపిలో పదవుల కన్నా పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని నూతన పంచాయతీ అధ్యక్షుడు మించల ప్రవీణ్ అన్నారు. నరసింగాపురం పార్టీ సీనియర్ నాయకుడు వెంకటముని రెడ్డి చొరవతో, పార్టీ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ సూచనలతో పార్టీ అధిష్టానం తనకు మరో కొత్త బాధ్యతను అప్పగించడం జరిగిందని తెలిపారు. చెవిరెడ్డి మోహిత్ నాపై పెట్టిన నమ్మకాని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తానని, పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారైనికై పోరాడుతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మహిత్ తో పాటు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి, పార్టీ నాయకులకు ఆయన ధన్వవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు సత్కరించి అభినందనలు తెలిపారు.

## అగ్ని ప్రమాద నివారణలపై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన

ప్రజాభూమి, పులివెందుల



పులివెందల పట్టణంలోని పార్నపల్లె రోడ్డు లో ఉన్న శ్రీ సిరి ఆస్పత్రిలో అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఎలా అదుపు చేయాలి ? మంటలలో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి ? అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని డెమో ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్వానికి దెబ్బతిన్న అరటి,బొప్పాయి

### పంట పరిశీలించిన హార్టికల్చర్ అధికారిని సింధూరి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలో నీ చింతరాజుపల్లి ప్రాంతాలలో హార్టికల్చర్ 38 హెక్టార్లలో పలు రకాల పైర్లు గాలివానకు నాశనం కావడం జరిగింది అని. హార్టికల్చర్ ఆఫీసర్ సింధూరి తెలిపారు పడిపోయిన పంటలను పర్యవేక్షించి 38 హెక్టార్లు క్రాప్ డ్యామేజ్ జరిగిందని నిర్ధారించడం జరిగింది. అరటి 16 హెక్టార్లు, బొప్పాయి 10హెక్టార్లు కర్బూజా 6 హెక్టార్లు మిరప 6హెక్టార్లు పంటలు నష్టపోవడం జరిగింది. ఆమె రైతులతో మాట్లాడి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తగు చర్యలు తీసుకుంటామని అక్కడ ఉన్న రైతులకు సూచించారు.

## నేటి విద్యార్థులే స్వచ్ఛ స్వర్ణ ఆంధ్ర ప్రచార వారధులు:పులివర్తి నాని.!

ప్రజాభూమి,చంద్రగిరి:

నేటి విద్యార్థులు స్వచ్ఛస్వర్ణ ఆంధ్ర ప్రచార వారధులని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి పట్టణంలో స్వచ్ఛ,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను ఎమ్మెల్యే నాని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులకు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో పెద్దలు చేపట్టిన చిప్కో ,భూదాన్,అక్షర తపస్మాన్,ఇతర పలు సేవ పథకాలు విద్యార్థుల ప్రమేయంతో విజయవంతం అయ్యాయని పేర్కొన్నారు. చిన్నారులు స్వచ్ఛత కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను అవగతం చేసుకొని ఇండ్లకు వెళ్లిన తరువాత పెద్దలకు తెలియపరచడంతో కార్యక్రమానికి బలం చేకూరుతుందని చెప్పారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గతంలో 2020 స్వర్ణాంధ్ర భవిష్యత్ ప్రణాళిక గురించి చెబితే పలువురు అపహాస్యం చేశారని,ఆ ప్రణాళిక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అనుహ్యంగా తోడ్పడిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో 2047 స్వచ్ఛ స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణకు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పంచాయతీ రాజ్ మంత్రి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవటానికి కృషి చేస్తున్నారని చెప్పారు.వారు నిర్దేశించిన ప్రకారం స్వచ్ఛ స్వర్ణఆంధ్ర మిషన్ లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని






తెలియజేశారు.చెత్తకే ప్రతి ఇంటికి పన్ను వేసిన చరిత్ర హీనుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అలాంటి పన్నును తొలగించిన ప్రగతిశీల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పోల్చి చెప్పారు. తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమం ఇంటి నుంచే ప్రారంభించాలని అప్పుడే అది పూర్తిగా విజయవంతమవుతుందన్నారు.మన ఇంటిని శుభ్రం చేసుకుని,చెత్తను రోడ్డుపైకి వేయకూడదని ఇంటిలో పోగైన చెత్తను బుట్టలో వేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. తమ పోలీసు శాఖ ద్వారా ఇప్పటికే జిల్లాలో 400 పైగా బహిరంగ ప్రదేశాలలో మద్యపానాన్ని సేవించకూడదని స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించామని ,స్వచ్ఛందంగా చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో ఎలక్ట్రిక్ వస్తువుల వ్యర్థాలను ఎస్పీ హర్షవర్ధన రాజు ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి సేకరించి వాహనంలో వేశారు. చంద్రగిరి నడిబొడ్డున గల టవర్ క్లాక్ ముందు విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు.ఆ పరిసరాలలో పోగైన ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలను చెత్త తరలింపు వాహనంలో వేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛత ర్యాలీలో భాగస్వాములు అయ్యారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు,ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నినాదాలు చేస్తూ ర్యాలీ మండల పరిషత్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి హేమంత్, తాశీల్దార్ శివరాం సుబ్బయ్య, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు,సర్పంచ్ ముదికుప్పం రూప రామమూర్తి ఏఎంసి చైర్మన్ గౌస్ బాషా, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి రమేష్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అత్తూరు తులసీశ్వర్ రెడ్డి, ఏజిపల్లి బాల , మోహన్ రెడ్డి,గ్యాస్ నాగరాజు, ఎస్సీ సెల్ వేణు, రామారావు బిసిరిపాటి శంకర్ ,మంగాపురం భాస్కర్ ,బాలసుబ్రమణ్యం,సింగు సుధా ,కొత్తపల్లి సునీత, సక్కూరు ధనంజయ రెడ్డి, ప్రవీణ్, బీసీ సెల్ మనీ యాదవ్, సునీల్ కుమార్ నాయుడు, మండీ రావు, బిజెపి వెంకట ముని, జనసేన తాపసి మురళీకృష్ణ రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడులకు రప్పించండి: ఎంపీడీవో ఇందిరమ్మ

ప్రజా భూమి , రామచంద్రపురం





అంగన్వాడి లో చదివిన పిల్లలందరూ ప్రభుత్వ బడులకు రప్పించే విధంగా చూడాలని రామచంద్రాపురం మండల ఎంపీడీవో ఇందిరమ్మ అన్నారు. శనివారం అంగన్వాడీ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అంగన్వాడి సిబ్బందితో ఎంపీడీవో ఇందిరమ్మ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీలో విద్యను అభ్యసించిన పిల్లలందరినీ ప్రభుత్వ రప్పించి ఒకటవ తరగతి లో చేర్పించే విధంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా తెలుగు ఇంగ్లీష్ మీడియం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉండే సౌకర్యాలను కూడా పిల్లల తల్లిదండ్రులకు తెలియపరచి చాలన్నారు. ప్రభుత్వ బడులు విద్య వల్ల తల్లిదండ్రులు ఆర్థికంగా కూడా లాభపడతారని తెలపాలి.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మార్కండేయులు, ఎంఈఓ 2 జయ వేలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రేవతి, పావన సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రజాభూమి, రామచంద్రపురం





స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా రామచంద్రాపురం మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ శాఖ వారు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృఢ సంకల్పంతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మన రామచంద్రపురం మండలంలో అన్ని పంచాయతీల్లో పరిశుభ్రతపై ప్రతి ఒక్క అధికారి దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలకు దూరంగా ఉండాలని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రజలతో పాటు విద్యార్థులు సైతం మమేకమై, ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకి తోడ్పడాలని తెలియజేశారు.స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం థీమ్'ను ఎంచుకున్నామని అన్నారు.రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బందిపాల్గొన్నారు

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రించాలి కమిషనర్ రాముడు

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణపై అవగాహన ఉంచుకోవా ల్సిన బాధ్యత మనందరి పై ఉందని కమిషనర్ రాముడు అన్నారు. శనివారం పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సర్కిల్ వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో బాగంగా వ్యర్థాలను ఏమి చేయాలి, వ్యర్థాలను సరైన రీతిలో పారవేయకపోవడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు. భూమి, మానవుల ఆరోగ్యం రెండు కూడా ఏ విధంగా దెబ్బతింటాయో తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్వహించడా నికి అనుసరించవలసిన జాగ్రత్తలు, పర్యావరణం ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి , వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూలంగళ్ల సర్కిల్ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్,లక్ష్మీ భార్గవి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకట రామిరెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, అధికా రులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీని పార్నపల్లి రోడ్డు లోని ప్రకృతి రెస్టారెంట్ వరకు వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్షం జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



అమరావతి సృష్టికర్త, తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో బీటెక్ రవి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. వేంపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు కే సాధ్యం అని అన్నారు. ఆయన వెంట టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, ఆదిత్యా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, నంభూరి సుదర్శన్, సురేష్, తదితరులు ఉన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఈ వ్యర్థాల పట్ల పి 4 అవగాహనా కార్యక్రమం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం ఐదు రోడ్ల సెంటర్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "ఈ వ్యర్థాల పట్ల అవగాహన కలిగి వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను, తిరిగి వినియోగించుటలో ఉన్న పద్ధతులను" ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు, ఆధ్వర్యంలో ఈ వ్యర్థల వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ యం లు, మరియు ఆశ వర్కర్స్ పాల్గొని ఐదు రోడ్ల సెంటర్ నందు ర్యాలీ నిర్వహించారు.ఈ వ్యర్థల వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ యం లు, మరియు ఆశ వర్కర్స్ పాల్గొని ఐదు రోడ్ల సెంటర్ నందు ర్యాలీ నిర్వహించారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677